


# మనం
## కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల-పెద్దపల్లి-అసిఫాబాద్-మంచిర్యాల

శనివారం | 6 | జూన్ | 2026 | పేజీలు 12 | www.manamepaper.com


# ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు కృషి చేయాలి

- విద్యార్థుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలపై విస్తృత అవగాహన కల్పించాలి
- జన గణన తొలిదశ ప్రక్రియ పూర్తి చేయడంలో జిల్లా ముందంజ
- అధికారులకు అభినందనలు
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- వివిధ అంశాలపై సుదీర్ఘ సమీక్ష



వివరాలు 2లో..

**జిల్లాలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు కృషి చేయాలని, ప్రభుత్వ విద్యాలయాల్లో చదివే విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతులు, సదుపాయాలపై క్షేత్ర స్థాయిలో విస్తృత ప్రచారం, అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. శు క్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో విద్యాశాఖ అధికారులు, సాంఘీక సంక్షేమ, మహాత్మ జ్యోతిబాపూలే, మైనారిటీ, గిరిజన సంక్షేమ విద్యాలయాల కో ఆర్డినేటర్లు, ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపల్స్, కస్తూర్బా గాంధీ పాఠశాలల ప్రత్యేక అధికారులతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు.**

**రాజన్న సిరిసిల్ల, జూన్ 05 (మనం ప్రతినిధి ) :** బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల నమోదు శాతం పెంచడం, విద్యాసంస్థల్లో కల్పించాల్సిన సౌకర్యాలు, పండగ వాతావరణంలో విద్యాసంస్థలను పునః ప్రారంభించడం, పాఠ్య పుస్తకాల పంపిణీ, భవిత కేంద్రాల సేవలు, ఎఫ్ఎల్ఎన్ లక్ష్యాల సాధన, పూర్వ ప్రాథమిక పాఠశాలల ఏర్పాటు, కామన్ డైట్ మెనూ అమలు, విద్యార్థుల నమోదు లేక మూతబడిన పాఠశాలల పునః ప్రారంభం, ఎస్సీ, బీసీ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ వసతి గృహాల్లో సౌకర్యాలు, తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం విద్యార్థుల సౌకర్యార్థం చేపడుతున్న ప్రత్యేక మౌలిక వసతులు కల్పనపై విద్యార్థులు, తల్లిదండ్రులకు..

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

3లో..





# సాంకేతిక ఆధునీకరణకు టీజీఎన్పీడీసీఎల్ పెద్దపీట

2లో..

## సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి

### రాంచంద్రాపూర్ ఉపకేంద్రంలో ప్రత్యేక ఫీడర్ బ్రేకర్ల ప్రారంభం

### డిజిటల్ సేవల కోసం 'ఎల్టీఎంటీ' యాప్ ఆవిష్కరణ

విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయమైన సేవలు అందించడంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేయడమే టీజీఎన్పీడీసీఎల్ ప్రధాన లక్ష్యమని సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి స్పష్టం చేశారు. శు క్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆయన విస్తృతంగా పర్యటించి, పలు అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

తంగళ్లపల్లి మండలం రాంచంద్రాపూర్ 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రంలో ఫీడర్ల వారీగా ఏర్పాటు చేసిన బ్రేకర్లను సీఎండీ ప్రారంభించారు. దీనివల్ల పరిశ్రమలకు, గృహాలకు, వ్యవసాయానికి ప్రత్యేక ఫీడర్లు అందుబాటులోకి వచ్చి, విద్యుత్ అంతరాయాలు గణనీయంగా తగ్గుతాయని ఆయన పేర్కొన్నారు.

# సాంకేతిక ఆధునీకరణకు టీజీఎన్‌పీడీసీఎల్ పెద్దపీట

మొదటి పేజీ తరువాయి

**రాజన్న సిరిసిల్ల, జూన్ 5 (మనం ప్రతినిధి ):** నేరెళ్ల విద్యుత్ ఉపకేంద్ర పరిధిలో ఏర్పాటు చేయనున్న 1.4 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్రాజెక్ట స్థలాన్ని పరిశీలించి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సిరిసిల్ల స్టోర్స్ తనిఖీ: వర్షాకాలంలో సామగ్రి చెడిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన చోట ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం పెంచాలని అధికారులను కోరారు.

**సాంకేతిక విప్లవం:** యాప్, మానిటరింగ్ సిస్టమ్ ప్రారంభం డిజిటల్ సేవలను మరింత విస్తరించేందుకు సీఎండీ వరుణ్ రెడ్డి రెండు కీలక సాంకేతిక విధానాలను అందుబాటులోకి తెచ్చారు. క్షేత్రస్థాయిలో మీటర్ల మంజూరు, కార్యకలాపాల పర్యవేక్షణ, సేవల నిర్వహణను మరింత సమర్థవంతంగా మార్చేందుకు రూపొందించిన ఎల్టీఎంటీ యాప్‌ను ఆయన ప్రారంభించారు. రియల్ టైమ్ ఫీడర్ మానిటరింగ్ సిస్టమ్ రుద్రవరం 33/11 కేవీ ఉపకేంద్రంలో జిల్లాలోనే తొలిసారిగా ఏర్పాటు చేసిన ఈ వ్యవస్థను ప్రారంభించారు. దీని ద్వారా విద్యుత్ సరఫరా స్థితిగతులను తక్షణమే పర్యవేక్షించి, లోపాలను వేగంగా గుర్తించి పరిష్కరించవచ్చు. ప్రకృతి వైపరీత్యాలు, అత్యవసర పరిస్థితుల్లో విద్యుత్ సేవలను వేగంగా పునరుద్ధరించేందుకు ఏర్పాటు చేసిన ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ వాహనాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు.

**అధికారుల వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎండీ దిశా నిర్దేశం:**

పర్యటన అనంతరం ఏఈలు, ఏడీఈలు, డీఈలు, ఏఓలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎండీ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం సాంకేతికతను వాడుకోవాలన్నారు. ఆర్థిక బలోపేతం కోసం రెవెన్యూ లక్ష్యాలను మెరుగుపరుచుకోవాలి. కాలిపోయిన, పని చేయని మీటర్లను వెంటనే మార్చాలి. కొత్త సర్వీసుల మంజూరు వేగవంతం చేయాలి. వ్యవసాయ సర్వీసులు, టిజి ఐ-పాస్ సర్వీసులను యుద్ధప్రాతిపదికన రిలీజ్ చేయాలని సూచించారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు అందరూ కలిసికట్టుగా, నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ టి. వేణు మాధవ్, సిరిసిల్ల డీఈ అంజయ్య, వేములవాడ డీఈ వెంకట రమణ, డివిజన్ స్థాయి అధికారులు, ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుని బాధ్యత

మంథనిజూన్5(మనం న్యూస్) పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుని బాధ్యతని పర్యవరణ పరిరక్షణకు తెలివిగా మొక్కలు నాటాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి వి.భవాని అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మంథని కోర్టు ప్రాంగణంలో ఇంచార్జీ సీనియర్ సివిల్ జడ్జ్ వీ.భవానీ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని,నీటి వనరులను జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు, జాతీయ న్యాయ అధికార సంస్థ ఆదేశాల మేరకు దేశ వ్యాప్తంగా ఈ రోజు పర్యావరణ పరిరక్షణపై అన్ని కోర్టు ప్రాంగణంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ అపర్ణ మల్లాడి,అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఆర్. సుధారాణి,బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేవీఎల్ ఎన్.హరిబాబు, ఉపాధ్యక్షులు కె.రఘోత్తం రెడ్డి, ఏపీపీలు లక్ష్మీప్రసాద్ అర్ధ కుమార్,ఏజీపీ బోట్ల ఆంజనేయులు న్యాయవాదులు సువర్ణ చంద్రశేఖర్, సైక్యాం భాస్కర్ రెడ్డి,సదాన్ కుమార్ డి. విజయ్ కుమార్,ఆర్ల నాగరాజు,ఆర్. స్రవంతి,శశిభుషన్ కాచే,షబానా,కోర్టు సిబ్బంది కక్షిదారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు కృషి చేయాలి

మొదటి పేజీ తరువాయి

విస్తృత అవగాహన, ప్రచారం క్షేత్రస్థాయిలో కల్పించి జిల్లాలోని అన్ని ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థుల నమోదు శాతం గణనీయంగా పెంచేందుకు కృషి చేయాలని, గ్రామ సభల్లో మండల విద్యాధికారులు పాల్గొని అవగాహన కల్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు లక్ష్యంగా బడిబాట కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. 2026-27 విద్యా సంవత్సరానికి గాను నిర్దేశించిన లక్ష్యం మేరకు విద్యార్థులు నమోదు అయ్యేలా చూడాలని, ఈ విధంగా మండల విద్యాధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని సూచించారు. విద్యార్థుల నమోదు లేకుండా గతంలో మూతపడిన పాఠశాలలను, ఆయా గ్రామాలను సందర్శించి, సాధ్యాసాధ్యాలను పరిశీలించి, పాఠశాలలను పునః ప్రారంభించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలతో పాటు, సాంఘీక సంక్షేమ, మహాత్మ జ్యోతిబాపూలే, మైనారిటీ, గిరిజన సంక్షేమ, ఆదర్శ, కస్తూర్బా గాంధీ పాఠశాలలను పండుగ వాతావరణం లో ఈనెల 12వ తేదీన పునః ప్రారంభించాలని, ప్రారంభానికి ముందే అన్ని మరమ్మతులు, విద్యాలయాల పరిసరాలు, కిచెన్, డైనింగ్ హాల్, డార్మెట్రీ లు, స్టోర్ రూమ్ లు, తరగతి గదులు, టాయిలెట్స్, శుభ్రం చేయాలని ఆదేశించారు. పాఠ్య పుస్తకాలను పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో నిర్వహిస్తున్న భవిత కేంద్రాల సేవలపై కలెక్టర్ ఆరా తీశారు. జిల్లా వ్యాప్తంగా ఎంత మందికి భవిత కేంద్రాల ద్వారా సేవలు అందుతున్నాయి అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా భవిత కేంద్రాల సేవలు అవసరం ఉన్న వారిని ముందుగా మ్యాపింగ్ చేయాలని సూచించారు. ఫిజియోథెరపీ సేవలు క్రమం తప్పకుండా అందిస్తున్నామని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఎఫ్ఎల్ఎన్ లో భాగంగా విద్యార్థులకు ప్రాథమిక అక్షరాస్యత లక్ష్యాల సాధనపై దృష్టి సారించాలని అన్నారు. ప్రతి మండలంలో ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉన్న 2 ప్రాథమిక పాఠశాలలను గుర్తించి, క్రమం తప్పకుండా సందర్శిస్తూ, ఎఫ్ఎల్ఎన్ ప్రమాణాలు పెంచేలా మండల విద్యాధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో ర్యాంపులు, డిసేబుల్ ఫ్రెండ్లీ టాయిలెట్ ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో గత సంవత్సరం 13 పూర్వ ప్రాథమిక పాఠశాలలు ఉండగా, ఈ సంవత్సరం 48 పూర్వ ప్రాథమిక పాఠశాలలు మంజూరు కావడం జరిగిందని అన్నారు. వీటిని అన్ని సదు-పాయాలతో సమర్థవంతంగా నిర్వహించాలని, 4 సంవత్సరాలు పైబడిన పిల్లలు ఇందులో చేరేలా చూడాలని సూచించారు. రెసిడెన్షియల్ విద్యాలయాల్లో కామన్ డైట్ మెనూ పక్కాగా అమలు చేయాలని, విద్యార్థుల కమిటీలు కొనసాగించాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలోని తంగళ్ళపల్లి లో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ ఫైన్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల, వేములవాడ లో ఉన్న సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల గురించి క్షేత్ర స్థాయిలో విస్తృత ప్రచారం కల్పించాలని ఆదేశించారు. ఇంటర్మీడియట్ అనంతరం విద్యార్థులు చదువు ఆపేయకుండా ఈ కళాశాలల్లో ఉన్న కోర్సులపై అవగాహన కల్పించి, నమోదు పెంచాలని సూచించారు. జిల్లాలోని బీసీ, ఎస్సీ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ వసతి గృహాల నిర్వహణపై కలెక్టర్ ఆరా తీశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ తో సంబంధిత వసతి గృహాల అధికారులు మాట్లాడి వసతి గృహాల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. జనగణన--2027లో భాగంగా తొలి దశ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా విజయవంతంగా పూర్తి చేయడంలో రాష్ట్రంలో మన జిల్లా ముందంజలో నిలిచిందని, ఈ ప్రక్రియలో బాధ్యతాయుతంగా పాల్గొని విజయవంతం చేసిన ఉపాధ్యాయులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. సమావేశంలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, మైనారిటీ అధికారి ఆయేషా తలత్, తదితరులు పాల్గొన్నారు.

# డివైడర్ మధ్యలో మొక్కలు నాటండి



రాజన్న సిరిసిల్ల, జూన్ -05 (మనం ప్రతినిధి ):జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) జంక్షన్ సుందరీకరణ పనుల్లో భాగంగా ఏర్పాటు చేసిన డివైడర్ల మధ్యలో మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) జంక్షన్ లో సిరిసిల్ల మున్సిపల్ ఆధ్వర్యంలో జంక్షన్ సుందరీకరణ, జోట, వస్త్ర పరిశ్రమలో వస్త్ర ఉత్పత్తిలో వివిధ దశలకు సంబంధించిన విగ్రహాలు, గ్రీనరీ, మొక్కల ఏర్పాటు పనులు కొనసాగుతుండగా, శుక్రవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. వస్త్ర పరిశ్రమలో వస్త్ర ఉత్పత్తిలో వివిధ దశలకు చెందిన విగ్రహాలు ఏర్పాటు చేయగా. వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి.. అధికారులను అభినందించారు. జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన డివైడర్ల మధ్యలో మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ సూచించారు. త్వరితగతిన అన్ని సుందరీకరణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పరిశీలనలో మున్సిపల్ కమీషనర్ ఖదీర్ పాషా, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్, డీఈ వాణి, తదితరులు ఉన్నారు.

# కోల్‌బెల్ట్‌కు నేతల తాకిడి

- కార్మికుల సమస్యలే ఎజెండా
- ఈ నెల 7న సింగరేణి పరిరక్షణ సదస్సు కు బిఆర్ఎస్ నాయకులు హరీష్ రావు
- 15 నుండి టిఆర్ఎస్ నాయకురాలు కవిత బాయిబాట



కాసిపేట,జూన్ 5(మనంన్యూస్) కోల్ బెల్ట్ ప్రాంతం లో రాజకీయ పార్టీ నాయకుల తాకిడి మొదలైంది. సింగరేణి, సంస్థలో పని చేసే ఉద్యోగుల సమస్యలే ఎజెండా గా సమావేశాలు, బొగ్గు గనుల పర్యటన కు రూట్ మ్యాప్ తో నాయకులు సిద్ధమయ్యారు. ఈ నెల 7న టీబీజీకెఎస్ ఆధ్వర్యంలో సింగరేణి పరిరక్షణ పేరుతో గోదావరిఖని లో నిర్వహించనున్న కార్యక్రమం లో బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ టి హరీష్ రావు హాజరు కానున్నారు. అట్లాగే తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) అధ్యక్షురాలు కె కవిత, బాయిబాట పేరుతో బొగ్గు గనుల యాత్ర చేయనున్నారు. బావ, మరదలు వేరు వేరు పార్టీ ల నుండి, వేరువేరు సమయాల్లో తమ కార్యక్రమాల్లో పాల్గొనడం కార్మిక క్షేత్రం లో హాట్ టాఫిక్ గా మారింది. గోదావరిఖని లో జరిగే సదస్సు లో పాల్గొంటున్న హరీష్ రావు, సింగరేణి లో జరుగుతున్న అవినీతి, అక్రమాలను ఎండగట్టనున్నారు. నాయకులను, కార్యకర్తలను సమస్యలపై చైతన్యులను చేయనున్నారు. అదేవిదంగా తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత, ఈ నెల 15 నుండి 20 వరకు, సింగరేణి వ్యాప్తంగా వున్న అండర్ గ్రౌండ్, ఓసిపి గనుల్లో పర్యటించనున్నారు. దీనికి సంబంధించి రోడ్ మ్యాప్ హెచ్ఎమ్ఎస్ సిద్ధం చేసినట్టు ప్రచారం లో వుంది. కోల్ బెల్ట్ విస్తరించి వున్న అసెంబ్లీ నియోజకవర్గాల్లో వున్న అన్ని గనులను పై ఏర్పాటు చేసే గేట్ మీటింగ్ ల్లో కవిత పాల్గొని ప్రసంగించనున్నారు. అయితే బావ, మరదల్ల ఎజెండా ఒక్కటే, సింగరేణి లో పేరుకు పోయిన కార్మికుల సమస్యల పరిష్కారం, సంస్థ లో అవినీతి అక్రమాలపై పోరాట ఎజెండా గా ఉ ఒడడం ప్రధానంశం.

**అదే బాటలో కార్మిక సంఘాలు**

సింగరేణి లో జరిగిన గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల కాలపరిమితి మరో మూడు మాసాల్లో ముగిసి పోనుంది. దాంతో రాజకీయ పార్టీల వలే సంస్థ లో మనుగడలో వున్న కార్మిక సంఘాలు సైతం త్వరలో గనుల బాట పట్టేందుకు సిద్ధమవుతున్నట్టు సమాచారం. ప్రస్తుతం గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలుగా వున్న ఏఐటియుసి, ఐఎన్టీయుసి ల పై కార్మికులు అంతృప్తి లో వున్నారు. ఎన్నికల సందర్భంగా కార్మికులకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి అవి సాధించలేక పోయాయని అసహనం తో కార్మిక వర్గం వుంది.ఒక వైపు చూస్తే ఎన్నికల సమయం సమీపిస్తున్నది, మరో వైపు కార్మికుల్లో తీవ్ర వ్యతిరేకత వుంది. ఈ గడ్డు పరిస్థితి నుండి ఎలా గట్టెక్కడం అనే ఆలోచనల్లో, కార్మికుల వద్దకు వెళ్ళి, హామీలు నెరవేర్చక పోవడానికి కారణాలు యాజమాన్యం, ప్రభుత్వం పై, ప్రతిపక్ష సంఘాలు కారణాలుగా ప్రచారాలు చేస్తూ, ఎన్నికలకు ఎదు-ర్కోవాలనే ఆలోచనలు చేస్తున్నట్టు ప్రచారం లో వుంది. ఏమైనా కార్మిక సంఘాలు సైతం త్వరలో తమ కార్యాచరణ ప్రకటించనున్నట్టు కార్మికుల్లో చర్చ జరుగుతున్నది. ఏమైనా సింగరేణి లో అపుడే ఎన్నికల వాతావరణం మొదలైనట్టుగా పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల, జూన్ 4, ( మనం న్యూస్ ):జగిత్యాల జిల్లా మల్యాల మండలం ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామిని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తన జన్మదినం సందర్భంగా శుక్రవారం తన అనుచరులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు దేవస్థానం అధికారులు, అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉ ఒడాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వచనం అందించి, శేషవస్త్రం కప్పి, తీర్థ ప్రసాదాలు, లడ్డూ ప్రసాదం అందజేశారు.జన్మదినం సందర్భంగా స్వామి వారి దర్శనం చేసుకోవడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ సునీల్, చంద్రశేఖర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ చెక్కిళ్ల అశోక్, ప్రధాన అర్చకులు రామకృష్ణ, జితేందర్, ఉప ప్రధాన అర్చకులు మారుతి ప్రసాద్, చిరంజీవి, ముఖ్య అర్చకులు లక్ష్మణ్ ప్రసాద్, అభిలాష్‌లతో పాటు స్థానిక ఎస్ఐ నరేష్ పాల్గొన్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో కుంకుమ పూజలు



జగిత్యాల జూన్ 5( మనం రూరల్) జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో అధిక జ్యేష్ఠ మాసం, శుక్రవారం పంచమి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం మరియు అమ్మ వారి ప్రసాదం తాంబూలం ఆలయ పూజారి ఆశీర్వచనములతో బహూకరించడం జరిగినది. తదనంతరం లిఅమ్మ వారికి ముడుపులు కట్టారు ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ల రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వొద్నాల శ్రీనివాస్, మహిళా సభ్యులు జయశ్రీ, పద్మ, పుష్పలత, అమూల్య, గంగ జల, జలజ, గంగమ్మ, అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచాన్ని పిల్లలకు పచ్చగా అప్పగిద్దాం!




యైటింక్లయిన్ కాలనీ,మనం న్యూస్ జూన్ 5: సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, ఆర్జీ-2 ఏరియా ఆఫీస్ ఆవ-ణలో శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య మాట్లాడుతూ "ప్రపంచాన్ని మన పిల్లల నుండి అరువు తీసుకున్నాం. వాళ్లకు పచ్చగా అప్పగించే బాధ్యత మనదే. ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క మొక్క నాటి దాన్ని పెంచాలని, ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని కోరుతున్నాను" అని పిలుపునిచ్చారు.పర్యావరణం మన జీవితానికి మూలం. దానిని రక్షించడం మన మనుగడకు మరియు భవిష్యత్తు తరాలకు అవసరం.ఈ ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాడు, మనం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తామని, కాలుష్యాన్ని తగ్గించాలని, వనరులను ఆదా చేస్తామని మరియు మిషన్‌లో చేరడానికి ఇతరులను ప్రేరేపించాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ప్లాస్టిక్ వాడకం వలన పర్యావరణానికి చేటు అని జిఎం జ్యూట్ బ్యాగులు పంపిణీ చేశారు. పర్యావరణం మీద వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియూసి బ్రాంచి సెక్రటరీ గంధం సాంబశివరావు,ఎస్ఓ టు జియం మాలోత్ రాముడు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్,అధికార ప్రతినిధి, డివైపిఎం (ప) ఎన్.వేణుగోపాల్, వంశీధర్, సీనియర్ అకౌంట్ ఆఫీసర్ విశాల్, ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ వేణు కుమార్, ఫారెస్ట్ జనరల్ అసిస్టెంట్ ప్రియంకా, సమీరా, తక్కల్ల రాములు ఇతర అధికారులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రామగుండం ఏరియా -2 అధికార ప్రతినిధిగా వేణుగోపాల్



యైటింక్లయిన్ కాలనీ,మనం న్యూస్ జూన్ 5 : ఆర్జీ -2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య శుక్రవారం డిప్యూటీ పర్సనల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న ఎన్.వేణుగోపాల్ అధికార ప్రతినిధిగా బాధ్యతలు అప్పగించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ ఆర్జీ -2 ఏరియా కార్మికుల సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు, మీడియాకు సకాలంలో చేరవేసే బాధ్యత అధికార ప్రతినిధిది అని చెప్పారు. వేణుగోపాల్ తన అనుభవంతో సమర్ధవంతంగా విధులు నిర్వర్తిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం వేణుగోపాల్ మాట్లాడుతూ ఆర్జీ-2 ఏరియా సింగరేణి సంస్థకు ఒక కీలక ఏరియా అని,జియం మార్గదర్శకత్వంలో, అధికారులు, కార్మిక సంఘాల సహకారంతో సంస్థ ప్రతిష్టను మరింత పెంచేందుకు కృషి చేస్తానని అన్నారు. మీడియా మిత్రులతో సమన్వయం చేసుకుంటూ పారదర్శకంగా విధులు నిర్వహిస్తానని పేర్కొన్నారు.నూతనంగా అధికార ప్రతినిధిగా,పర్సనల్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి గా బాధ్యతలు స్వీకరించిన వేణుగోపాల్ పర్సనల్ డిపార్ట్మెంట్, వివిధ విభాగాల ఉద్యోగులు శాలువతోసన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మంథని మున్సిపాలిటీలో పలు వార్డుల్లో వార్డు సభ నిర్వహణ



మంథని జూన్05 (మనంన్యూస్) మంథని మున్సిపాలిటీ పరిధిలోని1,2,3 వార్డులకు సంబంధించి మంథని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రాంగణంలో వార్డు సభను మున్సిపల్ చైర్మన్ వొద్నాల శ్రీనివాస్ అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్ నిర్వహించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటి వార్డు సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఘన వ్యర్థాల(చెత్త) నిర్వహణ నియమాలు,ఇంకుడు గుంతల నిర్మాణం, రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,మొక్కల పెంపకం ద్వారా పర్యావరణ పరిరక్షణ, త్రాగునీటి నిర్వహణ, మత్తు పదార్థాల నివారణ,రోడ్లు,వీధి దీపాల నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం వార్డు ప్రజల సమస్యలను తెలుసుకొని వారి నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గ సభ్యులు కుర్ర లింగయ్య,నూకల కమల్,మద్దికట్ల స్రవంతి,లైశెట్టి రజిత, పెంటరి రాజేందర్, ఎల్లెంకి వంశీధర్, తాసిల్దార్ అరిఫొద్దిన్, ఏఎస్ఐ మల్లయ్య,ఎం ఎల్ హెచ్ వి శ్రావణి, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రీయ వ్యవసాయంతో భూమికి మేలు



నెన్నెల, జూన్ 05 (మనం న్యూస్): ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నెన్నెల మండలంలోని నందులపల్లి గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పుప్పాల సృజన మాట్లాడుతూ రైతులు సేంద్రీయ వ్యవసాయం వైపు మళ్లడం ద్వారా భూమి,పర్యావరణం రెండింటికీ మేలు జరుగుతుందని తెలిపారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గిస్తే భూమి ఆరోగ్యంగా ఉండటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని అన్నారు. వరి, మొక్కజొన్న పంటల అవశేషాలను కంపోస్టు ఎరువులుగా మార్చుకోవడం, పచ్చిరొట్ట ఎరువుల పంటలను ప్రోత్సహించడం, పంటల మార్పిడి విధానాన్ని అవలంబించడం ద్వారా నేల సారాన్ని పెంచుకుని రైతులు అధిక ఆదాయం పొందవచ్చని వివరించారు. అలాగే పప్పుధాన్యాలు, కూరగాయలు, పండ్ల పంటలు, ఆయిల్ పామ్ ఆధారిత అంతర పంటల సాగు ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. సేంద్రీయ వ్యవసాయానికి దోహదపడే వివిధ రకాల సేంద్రియ కషాయాల తయారీ, వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ తిరుపతి, సర్పంచ్ కామెర వనిత-శంకర్, ఉపసర్పంచ్ గజేందర్ సింగ్ తో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు

గంగాధర, జూన్ 05, ( మనం న్యూస్ ):చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలను గంగాధర మండలం మధురానగర్ లో గంగాధర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంత్రి మహేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మధురానగర్ లోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించి, అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేశారు. అనంతరం నిరుపేదలకు పండ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంత్రి మహేందర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ నియోజకవర్గ రూపు రేఖలను మారుస్తున్నారని పేర్కొన్నారు. చొప్పదండి నియోజకవర్గాన్ని విద్యాపరంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా డిగ్రీ కళాశాల, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల మంజూరు చేయించారని, రైతు సంక్షేమమే లక్ష్యంగా సకాలంలో సాగునీరు అందిస్తూ, సరైన సమయానికి ధాన్యం కొనుగోలు పూర్తి చేయడంలో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ చొప్పదండిని మోడల్ నియోజకవర్గంగా తీర్చి దిద్దాలనే లక్ష్యంతో పని చేస్తున్న ఎమ్మెల్యే సత్యం కు దేవుడు ఆయురారోగ్యాలు, ఉన్నత పదవులు ప్రసాదించాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు ముద్దం నగేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య, సర్పంచ్ లు వేముల భాస్కర్, రామిడి రాజిరెడ్డి, రేండ్ల శ్రీనివాస్, చిందం ఆంజనేయులు, మాజీ జెడ్పిటిసి సత్తు కనకయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పడాల రాజన్న, రేండ్ల రాజిరెడ్డి, సాగి అజయ్ రావు, గుజ్జుల బాపురెడ్డి, రోమాల రమేష్, రాచమల్ల భాస్కర్, కడారి కనకయ్య, దూలం వీరేశం, అన్నాల్దాస్ శ్రీనివాస్, మేర్జ కొండయ్య, పెంచాల చందు, దూస రాజమౌళి, సింగదాసరి నారాయణ, దూలం శ్రీనివాస్, పిట్టల మల్లేశం, పిల్లి మహేష్, దోమకొండ మహేష్, ముచ్చె శంకరయ్య, బొడ్డు మహేష్, దోమకొండ కమలాకర్, శనిగరం నర్సయ్య, గంగాధర ప్రవీణ్, దాతు అంజి, తాళ్ల శ్రీనివాస్, తాళ్ల సురేష్, జారతి సత్తయ్య, గంగాధర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాని మోదీ పిలుపుతో అమ్మ పేరు మీద ఒక మొక్క నాటిన భారతీయ జనతా పార్టీ నాయకులు

కోరుట్ల జూన్ 5 (మనం న్యూస్) : భారత ప్రధానిగా గౌరవనీయ శ్రీ నరేంద్ర మోదీ 12 సంవత్సరాల సుపరిపాలన అందించిన సందర్భంగా, భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు, ఈరోజు కోరుట్ల పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కల్లూరు రోడ్డు లోని త్రిశక్తి ఆలయం వద్ద మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనూప్ రావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గద్దె భూమన్న రాష్ట్ర నాయకులు రుద్ర శ్రీనివాస్ హాజరయ్యారు వారు మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు శుక్రవారం ప్రతి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయాలని కొనియాడారు ప్రతి ఒక్క కార్యకర్త గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ గారి పిలుపుమేరకు ఒక మొక్కను నాటాలని పిలుపునిచ్చారు. వృక్షో రక్షతి రక్షితః! ప్రకృతిని దైవంగా భావించే గొప్ప సంస్కృతి మన భారతదేశానిది. పశ్చాత్తాపం లేని సంస్కృతికి భిన్నంగా, ప్రకృతిని పూజించే మన సాంస్కృతిక వారసత్వాన్ని అద్భుతంగా పునరుద్ధరిస్తోంది. ఈ సందర్భంగా జన్మనిచ్చిన తల్లిని,



జీవనాధారమైన భూమాతను స్మరిస్తూ మొక్కలు నాటుదామని తెలియజేశారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి చెట్లపల్లి సాగర్, ఎర్ర రాజేందర్ జిల్లా నాయకులు సుదవేని మహేష్, గిన్నెల శ్రీకాంత్, మేకల గణేష్, చేటపెల్లి ఓంప్రకాష్, మైదం సత్యనారాయణ, ఉప్పులూటీ రాఘవులు, రాధారపు సత్యనారాయణ, ధమ్మా సంతోష్, రాగంశెట్టి సాయి, నారవేని విజయ్, బాల్క ప్రేమ్ సాగర్, ఇర్నాల స్వామి, కైరంకొండ రాజగంగాధర్, అందుర్తి రమేష్,కుంట నారాయణ, బిజెపి, బీజేవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల్లి జ్ఞాపకార్థం మొక్కను నాటిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



ఇల్లందకుంట, జూన్ 5 (మనం న్యూస్):ప్రధాని మోదీ పిలుపునిచ్చిన పర్యావరణ ఉద్యమం "ఏక్ పెడ్ మా కే నామ్" ప్రోగ్రాంలో భాగంగా శుక్రవారం ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ పరిసరాలలో బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తన తల్లి జ్ఞాపకార్థం మొక్కను నాటారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ... పర్యావరణాన్ని రక్షించుకుంటేనే భావితరాలకు భవిష్యత్తు ఉంటుందన్నారు. ఆ దిశలోనే పర్యావరణ పరిరక్షణ కోసం ప్రధాని మోదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అమ్మ పేరుతో ఒక మొక్కను నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ తల్లి గౌరవార్థం ఆమె జ్ఞాపకంగా ఒక మొక్కను నాటి రక్షించుకుంటే , అటు అమ్మకు గౌరవాన్ని , ఇటు పర్యావరణాన్ని రక్షించిన వారు అవుతారన్నారు. ప్రధానంగా గ్లోబల్ వార్మింగ్, వాతావరణ మార్పులను అరికట్టడానికి దేశవ్యాప్తంగా కోట్ల సంఖ్యలో మొక్కలను నాటి, వాటిని సంరక్షించడం లక్ష్యం గా ప్రతి ఏటా పెద్ద ఎత్తున కార్యక్రమం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాల పాలనను పూర్తి చేసుకున్న గొప్ప సందర్భంలో ఉన్నామన్నారు. 2014 మే 26న మొదటిసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన మోడీ, ఆ తర్వాత 2019, 2024 ఎన్నికల్లో వరుస విజయాలు సాధించి మూడో విడతగా దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారన్నారు.. ఈ సుదీర్ఘ పాలనా మైలురాయిని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా భారీ ప్రచార కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. జూన్ 5 నుంచి 21 వరకు 17 రోజుల పాటు వివిధ కార్యక్రమాలు జరగనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, శీలం శ్రీనివాస్, ఇంగ్లే ప్రభాకర్, గుత్తికొండ రాంబాబు, ఉప్పుల రమేష్, చింతల ఐలయ్య, సామ కర్ణాకర్ రెడ్డి, ఎండి షఫీ, కైలాసకోటి గణేష్, రాచపల్లి ప్రశాంత్, టంగుటూరి రాజ్ కుమార్, మురహరి గోపాల్, మట్ట పవన్ రెడ్డి, జిల్లెల్ల శ్రీపాల్ రెడ్డి,గర్రెపల్లి నిరూపమా రాణి, కోడం భరత్, కోడం నవీన్, కండె స్వామిదాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కామెర్ల వ్యాధిపై డాక్టర్స్ అవగాహన సదస్సు




శంకరపట్నం జూన్ 5 ( మనం న్యూస్) : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాలనుసారం సిరిసిల్ల వైద్య కళాశాల నుండి డాక్టర్ జ్యోతి కమ్యూనిటీ మెడిసిన్ విభాగం, డాక్టర్ నిఖిల్ పిల్లల వైద్య నిపుణులు, డాక్టర్ స్తుతి జనరల్ మెడిసిన్, డాక్టర్ మహేశ్వర్ రెడ్డి మైక్రో బయోలాజిస్ట్ వైద్య బృందం శంకరపట్నం మండలంలోని కన్నాపూర్, రాజాపూర్, చింతలపల్లి, మొలంగూర్,లింగాపూర్ మెట్ పల్లి గ్రామాలలోని కామెర్ల వ్యాధి పీడితులను సందర్శించారు. ఓపి చిట్టీలు, అడ్మిట్ అయిన కేస్ షీట్, వ్యక్తిగత సమాచారం, ఆహారపు అలవాట్లు, పేషంట్ ట్రావెల్ హిస్టరీ ప్రయాణాల వివరాలు ఆధారంగా మండలంలో నమోదైన కామెర్ల వ్యాధి "వైరల్ హెపటైటిస్ ఏ " గా నిర్ధారిస్తూ వ్యాధి ప్రాణాంతకం కాదని,20 రోజుల వరకు శరీరంలో లక్షణాలపరంగా పసుపు రంగులో కన్నులు గా ఉంటుందని తెలిపారు. కొత్తవారికి జ్వరం లాంటివి ఏమైనా వస్తే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సి బి పి పరీక్షలు చేయించుకోవాలని, తగినట్లుగా వాటి మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తీసుకోవాలని డిప్యూటీ డిఎం అధ్యక్షులు డాక్టర్ శ్రవణ్ కుమార్ మండల ప్రజలకు తెలిపారు.

## గనులపై ఘనంగా పర్యావరణ దినోత్సవం




కాసిపేట, జూన్ 5(మనంన్యూస్)మందమర్రి ఏరియా కాసిపేట 1,2 బొగ్గు గనులపై శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని అధికారులు ఘనంగా నిర్వహించారు. కొత్తగా గ్రూప్ ఏజెంట్ గా విధుల్లో చేరిన మహ్మద్ అబ్దుల్ ఖదీర్, ఈ కార్యక్రమాల్లో పాల్గొని గనుల ఆవరణలో ఆయా గనుల అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏజెంట్ మాట్లాడుతూ,క్షీణించి పోతున్న పర్యావరణ సమతుల్యతను కాపాడుకొనుటకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, అవి ఆరోగ్యాంగా పెరిగేలా చూడాలని అన్నారు. అనంతరం అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పర్యావరణ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం తర్వాత ఆయా గనుల అధికారులతో ఏజెంట్ వేరువేరుగా సమావేశం అయ్యారు. గనుల ఉత్పత్తి, ప్రమాదాలు, రక్షణ, తదితర అంశాల పై ఆరా తీశారు. అననంతరం కాసిపేట 2వ గని పని ప్రదేశాల తనిఖీ వెళ్లారు. ఈ కార్యక్రమాల్లో మేనేజర్లు సతీష్, లక్ష్మినారాయణ, గనుల అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## సిమెంట్ కంపెనీలో మొక్కలు నాటిన అధికారులు




కాసిపేట, జూన్ 5(మనంన్యూస్) కాసిపేట మండలం దేవాపూర్ ఒరియంట్ సిమెంట్ అదాని గ్రూప్ కంపెనీ కి చెందిన సున్నాపురాయి గని ఆవరణలో శుక్రవారం ప్రపంచం పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కంపెనీ అధికారులు, కార్మికులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో కంపెనీ అధికారులు కమలేష్ తంబుర్నె, దేవేష్ రాజ్ పాంజీరాయ్, పవన్ కుమార్, శేఖర్ రెడ్డి, అధికారులు, కార్మికులు పాల్గొన్నారు. అట్లాగే మండలం లోని కోనూర్, బుగ్గగూడెం, తాటిగూడ, తదితర గ్రామ పంచాయతి సర్పంచ్ ల ఆధ్వర్యంలో మొక్కలు నాటడం, పరిసర ప్రాంతాల్లో ప్లాస్టిక్ వ్యర్థల ఏరివేత లాంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలు, కాలి స్థలాల్లో మొక్కలు నాటి, పర్యావరణాన్ని కాపాడాలని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలని అన్నారు.ఆయా పంచాయతి ల సర్పంచ్ లు మాడావి వెంకటేష్, పేరం మల్లేష్, నవ్వనందుల పుష్పలత,సిడాం రామ్ దాస్, వార్డు సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## పవన్ కల్యాణ్ నోరు అదుపులో పెట్టుకుంటే మంచిది



చిగురుమామిడి: జూన్ 5 (మనం న్యూస్) : ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి,జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నోరు అదుపులో పెట్టుకుంటే మంచిదని,తెలంగాణపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని,తెలంగాణ ప్రజలకు వెంటనే క్షేమమాపణ చెప్పాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్ హెచ్చరించారు.తెలంగాణలో జనసేన పార్టీ పోటీచేసిన కాంగ్రెస్ పార్టీకి కలిగే నష్టం ఏం లేదని,పిచ్చి కూతలు కూయకుండా నోరు అదుపులో పెట్టుకోవాలని ఫైర్ అయ్యారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం,తెలంగాణ ఉద్యమం గురించి చేసిన వ్యాఖ్యలను యువజన కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఎవరి దయాదాక్షిణ్యాలతోనో,రాజకీయ ఒప్పందాలతోనో ఏర్పడలేదని,లక్షలాది మంది ప్రజల పోరాటాలు,వేలాది మంది అమరవీరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రను,అమరవీరుల త్యాగాలను తక్కువ చేసి మాట్లాడటం తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే చర్య అని అన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రను తెలుసుకుని మాట్లాడాలని రాష్ట్ర సాధన వెనుక ఉన్న త్యాగాలను గుర్తించాలని పవన్ కళ్యాణ్‌కు సూచించారు.తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఎలాంటి వ్యాఖ్యలనైనా ప్రజలు సహించరని వేణుగోపాల్ హెచ్చరించారు.తెలంగాణ గురించి మాట్లాడే నైతిక హక్కు పవన్ కళ్యాణ్ కు లేదని మ-రోసారి హెచ్చరించారు.

## కోరుట్ల పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దుదాం



కోరుట్ల జూన్ 5 (మనం న్యూస్) : వాసవి సీనియర్ సిటిజన్ కోరుట్ల కొత్త గణేష్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణ ఆరోగ్యం కోసం ప్లాస్టిక్ రహిత సమాజం కోసం మానవాళి మనుగడకు పెను ముప్పు పొంచి ఉన్న ప్లాస్టిక్ నిషేధించి బట్ట సంచులతో కూరగాయలు, కిరాణా సామాను తీసుకు వెళ్లేందుకు బట్ట సంచులు అందజేశారు. మనం ప్లాస్టిక్ వాడడం వలన మూగజీవాలు వాటిని తిని క్యాన్సర్ బారిన పడుతున్నాయని అట్టి ప్లాస్టిక్ భూమిలో కరగడానికి అనేక సంవత్సరాలు పడుతుందని అప్పటివరకు భూమిలోని ఖనిజ విలువ లు కోల్పోయి జంతువులతో పాటు మనుషులకు తీవ్ర ప్రమాదం పొంచి ఉందని ప్రజలందరూ స్వచ్ఛందంగా ప్లాస్టిక్ ను నిషేధించి కోరుట్ల పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా మార్చడానికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కోరుట్ల పట్టణంలోని ప్రజలకు బట్ట సంచులు అందజేసి తన వంతు బాధ్యతను చాటుకున్నారు.

## వ్యవసాయంలో అధిక దిగుబడులపై రైతులకు అవగాహన



గంగాధర, జూన్ 05, ( మనం న్యూస్ ): గంగాధర మండలం రంగారావుపల్లి గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వ్యవసాయ విస్తరణ అధికారి కురిక్యాల క్లస్టర్ వెంకట్ రైతులకు వ్యవసాయంలో పాటించవలసిన విషయాలు, అధిక దిగుబడులపై అవగాహన కల్పించారు. పంట వేసే ముందు తప్పనిసరిగా నేల పరీక్ష చేయించాలని, మట్టి పరీక్ష చేసి ఎరువులు వాడాలని, రసాయనిక ఎరువులు అవసరం మేరకు వాడాలని అన్నారు. సేంద్రీయ ఎరువులు జీవ ఎరువులకు ప్రాధాన్యత ఇవ్వాలని, నీటిని పొదుపుగా వాడు కోవాలని, పంట అవశేషాలు కాల్చకుండా కంపోస్ట్ గా వాడాలని తెలిపారు. ఒకే పంటను పదే పదే వేయకుండా పంట మార్పిడి పాటించాలని, ప్లాస్టిక్ వ్యర్థాలను పొలాలలో వేయకూడదని, వర్షపు నీటిని సంరక్షించుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ సమావేశంలో సర్పంచ్ దాసరి శంకరయ్య, ఉప సర్పంచ్ ద్యావ బహదూర్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఐకెపి ఆధ్వర్యంలో విజయవంతంగా ముగిసిన వరి ధాన్యం కొనుగోళ్లు



చిగురుమామిడి, జూన్ 5 (మనం న్యూస్):ఐకెపి ఆధ్వర్యంలో చిగురుమామిడి మండలంలోని ఏడు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు విజయవంతంగా ముగిశాయని ఐకెపి ఏపీఎం మండల రజిత వెల్లడించారు.ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ మండలంలోని బొమ్మనపల్లి, చిగురుమామిడి,గాగిరెడ్డిపల్లె, ఇందుర్తి,కొండాపూర్, ఓగులాపూర్,ఉల్లంపల్లి గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సెంటర్లలో 1657మంది రైతుల నుండి 7941క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు చెప్పారు.బొమ్మనపల్లిలో 12900క్వింటాళ్లు, చిగురుమామిడిలో 18156 క్వింటాళ్లు,గాగిరెడ్డిపల్లిలో 6119క్వింటాళ్లు,ఇందుర్తిలో 12136క్వింటాళ్లు,కొండాపూర్ లో 13981క్వింటాళ్లు,ఓగులాపూర్ లో 6120క్వింటాళ్లు,ఉల్లంపల్లి 10వేల క్వింటాళ్లు రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసినట్లు ఏపీఎం రజిత తెలిపారు.రైతులందరికీ తమ అకౌంట్లో డబ్బులు కూడా చేరాయని వివరించారు.మండలంలోని ఏడు గ్రామాల్లో ఏపీ ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన రైతులకు 188163692రూపాయలు రైతుల అకౌంట్లో జామ అయినట్లు వివరించారు.వరి ధాన్యం కొనుగోళ్లు విజయవంతం అయ్యేందుకు కృషి చేసిన గ్రామాల ప్రజాప్రతినిధులకు, అధికారులకు,హమాలీ కార్మికులకు,రైతులకు,ఐకెపి సెంటర్ నిర్వాహకులకు అందరికీ వారు ధన్యవాదాలు తెలిపారు.

# అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ కమిషనర్ "కిషన్" కొరఢా...!

## ఆరుగురు భవన నిర్మాణ యజమానులకు నోటీసులు..!

## గత అధికారుల నిర్లక్షమే కారణమా...?

## నిబంధనలకు విరుద్ధంగా యధేచ్ఛగా నిర్మాణాలు..!

## నోటీసులు ఇచ్చినా.. నిర్మాణాల కొనసాగింపు...?

హుజురాబాద్, జూన్ 5 (మనం న్యూస్): హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన భారీ నిర్మాణాలపై కొత్తగా వచ్చిన కమిషనర్ బి కిషన్ కొరఢా ఝళిపిస్తున్నారు. అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని ఆరుగురు భవన నిర్మాణ యజమానులకు అయన నోటీసులు జారీ చేశారు. ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ కిషన్, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీకాంత్ అక్రమ నిర్మాణాల అంశాన్ని సీరియస్ గా తీసుకున్నట్లు తెలుస్తోంది. స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని పరకాల క్రాస్ రోడ్డు వద్ద భారీగా ఓ భవనాన్ని కరీంనగర్ - వరంగల్ రహదారి పై ఎలాంటి అనుమతులు లేకుండానే నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. పట్టణ నడిబొడ్డున అంబేద్కర్ చౌరస్తాలో పాపారావు బొంద వద్ద నిబంధనలు తుంగలో తొక్కి రెండు భారీ భవనాలు నిర్మిస్తున్నారనే విమర్శలున్నాయి. భవన నిర్మాణ అనుమతులు ఒక విధంగా పొంది మరో విధంగా నిర్మాణం చేస్తున్నట్లు కమిషనర్ గుర్తించారు. వీటి యజమానులకు నోటీసులు జారీ చేసి పనులు నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసారు. కరీంనగర్ రోడ్డులో ఓ భవనం, ప్రతాపవాడలో రెండు భవనాలు, కెడిసిసి బ్యాంక్ వద్ద కొన్ని నిర్మాణాలు అక్రమంగా చేపట్టినట్లు అధికారులు గుర్తించారు. పరకాల క్రాస్ రోడ్డు వద్ద నిర్మిస్తున్న భవనానికి ఎలాంటి అనుమతులు పొందనప్పటికీ నిర్మాణం చేస్తున్నట్లు పేర్కొంటూ నోటీసులు జారీ చేసారు. ఐతే నోటీసులు తీసుకున్న తర్వాత కూడా సంబంధిత యజమాని పనులు కొనసాగిస్తుండడంతో పలు ఫిర్యాదులు వచ్చాయి. దీనికి స్పందించిన కమిషనర్ కిషన్, కొత్తగా వచ్చిన టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీకాంత్ స్వయంగా అక్కడకు వెళ్లి పిల్లర్లను విరిచి నిర్మాణ పనులు నిలిపివేయాలని హెచ్చరించారు.

**అక్రమ నిర్మాణాలతో భవిష్యత్తులో ఇబ్బందులు...**

హుజురాబాద్ అక్రమ నిర్మాణాలకు పెట్టింది పేరుగా ఉంది. మొదటి నుండి అక్రమ నిర్మాణాలపై అధికారులు సిబ్బంది ఉదాసీన వైఖరి అవలంబిస్తారని, అవినీతికి పాల్పడి అక్రమ నిర్మాణాలు పట్టించుకోరనే విమర్శలున్నాయి. తద్వారా భవిష్యత్తులో ప్రమాదాలు జరిగే అవకాశాలు పొంచి ఉన్నాయి. కొన్నిచోట్ల రోడ్లను, డ్రైనేజీలను సైతం ఆక్రమించి ప్రహరీ గోడల నిర్మాణాలు, మెట్ల నిర్మాణాలు చేస్తున్నారు. రోడ్డుకు అడ్డంగా రాంపుల నిర్మాణాలు చేస్తున్నారు. కొందరు ఎస్సారెస్పీ, ఇరిగేషన్, చెరువులు, కుంటల, ప్రభుత్వ భూములు ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్నారు. అధికార యంత్రాంగం ఈ విషయాలను పట్టించుకోవడం లేదు. దీంతో విలువైన ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయి. అక్రమాలతో రోడ్లు ఇరుకుగా చిన్నగా మారుతున్నాయి.

**అనుమతులు లేకుండా వెంచర్లు...**

హుజురాబాద్ లో ఒకటి రెండు రియల్ ఎస్టేట్ వెంచర్లు మినహా మిగతా వెంచర్లకు అనుమతులు లేవు. నిబంధల ప్రకారం ప్రతి రియల్ ఎస్టేట్ వెంచారో 40 శాతం భూమిని మున్సిపాలిటీకి రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంటుంది. అలాగే వెంచర్లలో రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్, తాగునీటి సౌకర్యాలు కల్పించాల్సి ఉంది. కానీ ఇవేవి లేకుండానే నిబంధనలకు విరుద్ధంగా పలువురు వెంచర్లు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోలేదు. దీనివల్ల మున్సిపాలిటీకి నష్టం జరుగుతుండడంతో పాటు భవిష్యత్తులో సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.

**గత అధికారుల నిర్లక్షమేనా...?**

హుజురాబాద్ లో పెద్ద ఎత్తున జరుగుతున్న అక్రమ నిర్మాణాలకు గతంలో ఇక్కడ పనిచేసిన టౌన్ ప్లానింగ్ అధికారులే కారణమనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిబంధనలు పాటించకుండా విచ్చలవిడిగా అనుమతులు ఇవ్వడం, అనుమతులు ఒక విధంగా మరో విధంగా నిర్మాణం చేపట్టడం, సెట్ బ్యాక్ లేకుండా భవన నిర్మాణాలు పూర్తి చేసి తర్వాత అమ్యామ్యాలతో సరిచేయడం చేసినట్లు తెలుస్తోంది. జమ్మికుంట రోడ్, వరంగల్ రోడ్, కరీంనగర్ రహదారిపై ఎన్నో భవనాలు అక్రమంగా నిర్మాణం చేపట్టి తర్వాత అధికారుల లాలూచీ, పాలకవర్గం అండదండలతో సక్రమం చేసుకున్నట్లు విమర్శలున్నాయి. కొత్తగా వచ్చిన కమిషనర్ నోటీసుల వరకే ఉంటారా..? లేక కఠిన చర్యలు కొనసాగిస్తారా..? అన్నది తెలియాల్సి ఉంది. మున్సిపల్ కౌన్సిల్ కూడా రాజకీయాలకు, సిఫార్సులకు దూరంగా అధికారులకు సహకరించి అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# ప్రకృతితో మమేకమవ్వాలి



బెల్లంపల్లి, జూన్ 5,(మనం న్యూస్) : మన వారసులకు మనమిచ్చే ఆస్తి స్వచమైన ప్రకృతి కావాలని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం రమేష్ అన్నారు. శుక్రవారం బెల్లంపల్లి ఏరియా లోని ఖైరిగుర ఓ సి , ఏరియా హాస్పిటల్, గోలేటి సి హెచ్ పి అన్ని డిపార్ట్మెంట్లలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సమావేశాలు నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు. సిఅండ్ ఎండి సందేశాన్ని ఉద్యోగులకు వివరించారు. గోలేటి జిఎం కార్యాలయం ఆవరణలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన జిఎం ఎం శ్రమేష్ మాట్లాడుతూ ప్రకృతి వినాశనానికి మనం ప్రత్యక్షంగా, పరోక్షంగా కారణమౌతున్నామని పేర్కొన్నారు.ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేదించి ప్రత్యామ్నయ వస్తువులను వినియోగించుకోవాలని సూచించారు. సహజవనరులను పొదుపుగా వినియోగించుకోవాలని అన్నారు. మన వారసులకు ప్రకృతిని కాపాడుకొనే పద్ధతులను నేర్పించి ప్రకృతి తో మమేకం అయ్యేలా చూడాలని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి బాధ్యతగా మొక్కలు నాటడమే కాకుండా వాటిని పరిరక్షించాలని పేర్కొన్నారు. అనంతరం ఖైరిగుర ఓసి వద్ద మొక్కలు నాటారుఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి ఎస్ తిరుపతి, అధికారుల సంఘం ఉపాధ్యక్షుడు ఉజ్వల్ కుమార్ బెహరా, ఏరియా ఇంజినీర్ కృష్ణ మూర్తి, ఇంచార్జి ఎస్ ఓ టు జి ఎం ఎన్ ఉమాకాంత్ ,డీజీఎం పర్సనల్ డి కిరణ్ బాబు, ఇంచార్జి ఎన్విరాన్మెంట్ అధికారి రమేష్, ఖైరిగుర మేనేజర్ జె శంకర్, పిట్ కార్యదర్శి మారం శ్రీనివాస్ అన్ని విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో గొర్ల కాపరి మృతి

సైదాపూర్ జూన్ 5 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం పెరిక పల్లి గ్రామంలో తీవ్ర విషాదకర సంఘటన జరిగింది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ... పిల్లి తిరుపతి రాజవ్వ దంపతుల కుమారుడు పిల్లి శ్రీశైలం (29) రోజువారీగా గొర్లను మేపడానికి వెళ్లి తీవ్రమైన ఎండలో తిరుగుతూ గురువారం రోజున వడదెబ్బతో తీవ్ర అస్వస్థతతో వాంతులు విరోచనాలతో కిందపడిపోగా వెంటనే మా గ్రామానికి చెందిన మా బంధువులను నా కుమారునికి వడదెబ్బకు గురైన విషయం వారితో తెలుపగా వెంటనే వారు ఆటోలో ఇంటికి తీసుకు రావాలని తెలుపగా వారు వెంటనే ఆటోలో నా కుమారుడిని ఇంటికి తీసుకువచ్చి తీవ్రమైన ఇబ్బందితో ఉండగా మేము వెంటనే 108 ఫోన్ చేయగా వారు వచ్చి చూసేసరికి మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించగా చేతికి వచ్చిన కొడుకు కళ్ళముందటనే వడదెబ్బతో విగత జీవిగా కనబడడంతో బోరున విలపించి తల్లిదండ్రుల దుఃఖ సాగరములో ఉన్నారు నా కుమారుని మృతి పై మాకు ఎలాంటి అనుమానాలు లేవని నా కుమారుడు వడదెబ్బతో మృతి చెందాడని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రి హుజూరాబాద్ కు తరలించినట్లు ఎస్సై కొప్పుల స్వాతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# యమపాశమైన లారీ దివ్యాంగురాలి దుర్మరణం

వెల్గటూర్, జూన్ 5 (మనం న్యూస్)::దివ్యాంగురాలి పాలిట లారీ మృత్యు శకటమై బలిగొన్న ఘటన శుక్రవారం ఎండపల్లి మండలం రాజారాం పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై పి ఉదయ్ కుమార్ కథనం మేరకు మండలంలోని చర్లపల్లి గ్రామానికి చెందిన పత్తిపాక మునిలత (34) వ్యక్తిగత పనుల మీద తన స్వగ్రామం చర్లపల్లి నుండి రాజారామ్ పల్లి కి వచ్చింది .వివేకానంద కూడలి వద్ద రోడ్డు దాటుతున్న క్రమంలో జగిత్యాల నుండి బసంత్ నగర్ వైపు వెళుతున్న లారీ అజాగ్రత్తగా అతివేగంగా మునిలతను ఢీకొనగా తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు హుటాహుటిన ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గం మధ్యలో మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు..మృతురాలి తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు.

**అతివేగమే ప్రమాదానికి కారణమా**

లారీ ప్రమాద ఘటనలో డ్రైవర్ అతివేగం ప్రమాదానికి కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానిక వివేకానంద కూడలి చుట్టుపక్కల చిరు వ్యాపారులు జగిత్యాల, మంచిర్యాలకు వెళ్లే ప్రయాణికులు రోడ్డుపై బస్సుల కోసం ఎదురుచూస్తారు. దీంతో ఈ మార్గాల్లో వెళ్లే వాహనాలు అతివేగంతో వస్తే భారీ ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని ఇప్పటికైనా సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రమాద సూచికలు ,వేగ నియంత్రికలను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు

# ఇందుర్తి కరీంనగర్ డెయిరీ అధ్యక్షులుగా చింతపూల సాయన్న ఎన్నిక



చిగురుమామిడి: జూన్ 5 ((మనం న్యూస్) : పాడి రైతుల సంక్షేమమే ధ్యేయంగా కరీంనగర్ డెయిరీ నిరంతరం పనిచేస్తుందని హుస్నాబాద్ మేనేజర్ చింతపుల నాగయ్య తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి కరీంనగర్ డెయిరీ సర్వసభ్య సమావేశం శుక్రవారం పెద్ద ఎత్తున నిర్వహించారు.అనంతరం నిర్వహించిన ఎన్నికల్లో డైరెక్టర్లుగా కాంతాల శ్రీనివాస్ రెడ్డి,వేల్పుల సుగుణాలు గెలుపొందారు.పాలకేంద్రం అధ్యక్షుడిగా చింతపుల సాయన్న 11వసారి ఎన్నికై 13సంవత్సరాలుగా పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారు.అనంతరం హుస్నాబాద్ ఎంసిసి మేనేజర్ చింతపుల నాగయ్య మాట్లాడుతూ ప్రతి రైతు వ్యవసాయంతోపాటు పాడి పరిశ్రమను పెంపొందించుకును ఆర్థిక అభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు.పాల ఉత్పత్తిదారుల సంక్షేమం కోసం కరీంనగర్ డెయిరీ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని గుర్తు చేశారు.కరీంనగర్ డెయిరీ చైర్మన్ చెలిమెడ రాజేశ్వర్ రావు అనునిత్యం పాడి రైతుల సంక్షేమ కోసం కృషి చేస్తున్నారని గుర్తు చేశారు.పాలకవర్గ సభ్యులంతా సమిష్టికృషితో డెయిరీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లను, అధ్యక్షుడిని శాలువలు కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రూట్ సూపర్వైజర్ అప్పల మల్లయ్య, డైరెక్టర్లు చింతపుల కిరణ్ కుమార్,చెల్పూరి సదానందం,పోతరవేణి మహేష్,వీర్ల సుగుణ,తీగల దశరథం,చింతపుల సాయిలు,చింతపూల లక్ష్మయ్య,పాలకేంద్రం సిబ్బంది,పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బుచ్చయ్యపల్లిలో విద్యుత్ తీగలు తగిలి 3 గేదలు మృతి

బెల్లంపల్లి, జూన్ 5,(మనం న్యూస్) : మండలంలోని బుచ్చయ్యపల్లి గ్రామపంచాయతీలో విద్యుత్ తీగల తగిలి యాదవనేని పెద్ద మల్లయ్య కు చెందిన 3 గేదెలు విరిగిపడడంతో, విద్యుత్ స్తంభాలకు తగిలి గురువారం అక్కడికక్కడే మృతి చెందాయి. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ జాడి మహేశ్వర్ అక్కడకు చేరుకొని విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చి, పశువైద్యాధికారితో పంచనామ చేపించడం జరిగింది. సుమారు 3 గేదెల విలువ 1,60,000 వరకు ఉంటుందని, రైతుని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# గురజాల క్లస్టర్ విస్తరణ అధికారిగా గౌసియా బేగం



బెల్లంపల్లి రూరల్, జూన్ 5,(మనం న్యూస్): బెల్లంపల్లి మండలం వ్యవసాయ శాఖలో గురుజాల క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిగా గౌసియా బేగం శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన కే శ్రీనివాస్ బదిలీపై భీమిని మండలం కేస్లాపూర్ క్లస్టర్ కు వెళ్లగా, గౌసియా బేగం చెన్నాయి నుండి బదిలీపై గురజాల క్లస్టర్ కు రావడం జరిగింది. సందర్భంగా గౌసియా బేగం మాట్లాడుతూ రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, రైతులకు సేవలందిస్తానని తెలిపారు.

# నేడు విద్యుత్ అంతరాయం

బెల్లంపల్లి, జూన్ 5,(మనం న్యూస్) : నేడు శనివారం రోజున ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 11:00 గంటల వరకు 33కె వి కన్నెపల్లి మరియు శివాలయం ఫిడర్స్ పై మెయింటెనెన్స్ పనులు ఉండటం వలన కన్నెపల్లి, భీమిని, జనకాపూర్, నాయకంపేట్, నేన్నెలా, లక్ష్మీపూర్, శివాలయం సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని డి ఈ రాజేశం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించగలరని కోరారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కల నాటడం..డ్రాయింగ్ పోటీలు నిర్వహణ

నెన్నెల, జూన్ 05 (మనం న్యూస్): ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నెన్నెల మండలంలోని గుండ్లసోమారం గ్రామంలో గ్రామపంచాయతీ సర్పంచ్ సింగతి రాణితిరుపతి ఆధ్వర్యంలో శుక్రవారం మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పచ్చదనం పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వివిధ ప్రాంతాల్లో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని సర్పంచ్ పేర్కొన్నారు. అనంతరం పర్యావరణ కాలుష్యంపై ప్రజల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న వారిలో రత్నం పద్మ ప్రథమ బహుమతి, ఆసియా తబస్సుమ్ ద్వితీయ బహుమతి, అరపెల్లి మేఘన తృతీయ బహుమతి సాధించారు. అలాగే పోటీల్లో పాల్గొన్న అందరికీ గుర్తింపుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జాగటి వెంకటేష్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి రంజిత్, సీఏ కవిత, అంగన్‌వాడీ టీచర్ సునీత, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొని మొక్కలు నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# రైతులను సంపన్నులను చేసే సన్నవడ్లు



వేములవాడ,జూన్ 05(మనం న్యూస్):సన్నవడ్ల సాగుతో రైతులు సంపన్నులవుతారని వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ లు అన్నారు. స్టడీ టూర్ లో భాగంగా కర్ణాటక రాష్ట్రం గదక్ నియోజకవర్గంలో ఉన్న మార్కెట్ యార్డును విస్తీర్ణన 156 ఎకరాల విస్తీర్ణ గల మార్కెట్ యార్డును శుక్రవారం మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులు, రైతులు సందర్శించారు. సందర్శనలో భాగంగా మార్కెట్ యార్డ్ ను పరిశీలించి, అక్కడి రైతులతో, అధికారులతో మాట్లాడి సన్న వడ్ల సాగు, మార్కెటింగ్ విధానం, సన్న వడ్లతో రైతులకు వచ్చే లాభాలు వంటి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ప్రజా పాలనతో రైతును రాజును చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని, ముఖ్యంగా రైతులను సంపన్నులను చేయడంలో భాగంగా మార్కెట్ లో అధిక డిమాండ్ ఉన్న సన్నవడ్ల సాగుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు, సన్నాలు పండించిన రైతులకు బోనస్ సైతం చెల్లిస్తున్నట్లు తెలిపారు.

అట్లాగే రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఆది శ్రీనివాస్ నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమంలో దూసుకువెళ్తుందని, వారి ఆదేశాల మేరకు వచ్చిన కర్ణాటక స్టడీ టూర్ లో భాగంగా ఇక్కడి పంటలు, కొనుగోలు వివరాలను క్షేత్రస్థాయి-ంలో తెలుసుకొని రాబోయే రోజుల్లో వేములవాడ నియోజకవర్గంలో అమలు చేసేందుకు ప్రయత్నిస్తామని, తాము పరిశీలించిన అంశాలను తమ ప్రాంతంలోని రైతులకు క్షుణ్ణంగా వివరించి వేములవాడ నియోజకవర్గ వ్యాప్తంగా అధిక విస్తీర్ణంలో సన్నవడ్ల సాగు చేసేలా కృషి చేస్తామని అన్నారు.

ఈ సందర్శనలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కత్తి కనకయ్య, పాలకుర్తి పర్శరాములు, ఖమ్మం గణేష్, మానుపాటి పర్శరాములు, చెరుకు శంకర్, రైతులు పాల్గొన్నారు.

# చిన్నగుడిపేట గ్రామంలో ఆందోళన



భీమిని జూన్ 5 మనం న్యూస్ యాభై ఏండ్ల గా ఇక్కడే బతుకుతున్నాం.. ఇంటికి వెళ్ళే దారి మూసేస్తే ఎక్కడికి పోవాలి మా కుటుంబాలు ఎలా బతికేది అంటూ చిన్న గుడిపేట గ్రామానికి చెందిన బాధితులు శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట బైఠాయించి ఆందోళనకు దిగారు. పంచాయతీ పెట్టి సమస్య పరిష్కరిస్తానని చెప్పిన సర్పంచ్ పంచాయతీ ఆఫీసు నుండి ఇంటికి వెళ్లి ఫోన్ లేపడం లేదని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్న ఊరిలో ఉన్న ఇండ్లలోనే తమ కుటుంబాలను బందీలను చేశారంటూ గోడు వెల్లబోసుకున్నారు. శుక్రవారం సాయంత్రం భీమిని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ దయనీయ స్థితిపై వేడుకుంటున్న తీరు పలువురుని ఆశ్చర్యానికి గురిచేసింది. గ్రామంలోని సర్వే నంబర్ 294లో ఉన్న 12 గుంటల భూమిని 50 ఏళ్ల క్రితమే అన్న కొమురయ్య అనే వ్యక్తి దగ్గర భూమిని కొనుగోలు చేసినట్లు బాధితులు పేర్కొన్నారు. ఈ స్థలం లో ఇండ్లను నిర్మించుకొని నివాసముంటున్నారు రెక్కలు ముక్కలు చేసుకొని సంపాదించిన పైసలతో ముత్తాతల కాలంలో భూమిని కొనుగోలు చేసుకున్నామని రెండు మూడు తరాలుగా అక్కడే నివాసం ఉంటున్నామని కన్నీరు మున్నీరయ్యారు. గ్రామానికి చెందిన అన్న భీమయ్య అనే వ్యక్తి తమను కక్షపూరితంగా ఇళ్లలోకి వెళ్లకుండా చుట్టూ రహదారికి ఆనుకొని ఫెన్సింగ్ వేసి పూర్తిగా మూసి వేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో చిన్న పిల్లలు, వృద్ధులు ఇళ్లలో నుండి బయటికి రాని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆందోళన విషయం తెలుసుకున్న పోలీసులు పంచాయతీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. న్యాయం చేయాలని స్థానిక సర్పంచ్ పెసరి.లింగమూర్తి దృష్టికి సమస్య విన్నవించినటు తెలిపారు. గ్రామంలోనే సమస్య సెటిల్ మెంట్ చేద్దామని చెప్పినట్లు వాపోయారు. నాడే డబ్బులు పెట్టి కొన్న భూమికి ఇప్పుడు మళ్లీ పైసలు ఎక్కడి నుంచి తేవాలని పేదలు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు ఎవరికి చెప్పుకోవాలో తెలియక కుమిలి పోయారు. స్థానికంగా ఎవరూ పట్టించుకోకపోవడంతో, బాధితులు అత్యంత దీనస్థితిలో తిండి లేకుండా పంచాయతీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగినట్లు తెలిపారు. ఇప్పుడు దారి లేక మా బతుకులు రోడ్డున పడ్డాయి. సర్పంచ్ కూడా మమ్మల్ని పట్టించుకోవడంలేదని మీరే మాకు న్యాయం చేయాలని పోలీసులను వేడుకున్నారు.ఎప్పుడో కొనుగోలు చేసిన భూమికి ఇప్పుడు మాకు పట్టా ఉందని అనడంలో నీ ఆంతర్యమేమిటి అంతు చిక్కని పరిస్థితి ఇక్కడ నెలకొంది దీని వెనుక ఎవరున్నారు 50సంవచ్చరాల తరువాత ఎందుకు భూమి మాదంటున్నారు దీని వెనుక ఉన్న అదృశ్య అస్త్రం ఎవరిదో నిగ్గుతేల్చి మాకు న్యాయం చేయాలని కోరుతున్నారు బాధితులు.

# ఇస్రో విజ్ఞాన యాత్ర దాతలకు ఘన సన్మానం



మేడిపల్లి, జూన్ 5 (మనం న్యూస్): మేడిపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల నుంచి ఎస్ఎస్సీ మార్చి–2026 పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురంలో ఉన్న విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ (వీఎస్ఎస్సీ)కు విమానంలో తీసుకెళ్లి విజ్ఞాన యాత్ర నిర్వహించిన దాతలను జిల్లా విద్యాధికారి కే. రాము ఘనంగా సన్మానించారు. గౌరవ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచనల మేరకు, మన ఊరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక విజ్ఞాన యాత్ర చేపట్టారు. మేడిపల్లి మండల కాంగ్రెస్ నాయకులు ఏనుగు రమేష్ రెడ్డి, చేపూరి నాగరాజు, బొంగొని రాజా గౌడ్, షేరు నగేష్, తేలు నరేష్, అలాగే మన ఊరు ఫౌండేషన్‌కు చెందిన వల్లంపల్లి నవీన్ రెడ్డి ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. విజ్ఞాన యాత్రలో భాగంగా విద్యార్థులు ఇస్రో నిర్వహించిన ఆర్‌హెచ్–200 సౌండింగ్ రాకెట్ ప్రయోగాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు. అనంతరం స్పేస్ సైన్స్ మ్యూజియంను సందర్శించి భారత అంతరిక్ష పరిశోధన రంగంలోని అభివృద్ధి, శాస్త్రీయ విజయాల గురించి అవగాహన పొందారు. హైదరాబాద్ నుంచి తిరువనంతపురం వరకు చేసిన తమ తొలి విమాన ప్రయాణం జీవితాంతం గుర్తుండిపోయే అనుభవమని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి కే. రాము మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోనే ఇటువంటి కార్యక్రమం ఒక కొత్త ఒరవడికి నాంది పలికిందని పేర్కొన్నారు. విద్యార్థులకు విమాన ప్రయాణం ద్వారా శాస్త్ర సాంకేతిక రంగాన్ని ప్రత్యక్షంగా పరిచయం చేయడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించి దేశాభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. అలాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన మన ఊరు ఫౌండేషన్ ప్రతినిధి వల్లంపల్లి నవీన్ రెడ్డి, దాతలు ఏనుగు రమేష్ రెడ్డి, చేపూరి నాగరాజు, బొంగొని రాజా గౌడ్, షేరు నగేష్ తదితరులను జిల్లా విద్యాధికారి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆకుల లక్ష్మీనరసయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ హమీద్, మేడిపల్లి సర్పంచ్ మకిలి దాసు, మార్కెట్ కమిటీ చైర్మన్ వినోద్, వివిధ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బుధవారంపేటలో కృషి బచావో అభియాన్ అవగాహన కార్యక్రమం



రామగిరి, జూన్ 05 (మనం న్యూస్): కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా మరియు వ్యవసాయ శాఖ పెద్దపల్లి సంయుక్త ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు నిర్వహిస్తున్న కృషి బచావో అభియాన్ -- నేల సంరక్షణ యాత్రహోకార్యక్రమం జిల్లాలోని పలు మండలాల్లో కొనసాగుతోంది. ఇందులో భాగంగా గురువారం రామగిరి మండలం బుధవారంపేట గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్, రామగిరి ఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ టి. వినోద్ కుమార్ పాల్గొని రైతులకు నేల సంరక్షణ పద్ధతులపై అవగాహన కల్పించారు. వరి కొయ్యలను కాల్చడం వల్ల నేల సారానికి కలిగే నష్టాలు, సేంద్రియ ఎరువుల వినియోగం, పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యత గురించి వివరించారు. అలాగే ఎల్‌నినో ప్రభావం కారణంగా రైతులు ఎదుర్కొనే సవాళ్లను వివరించి, తక్కువ నీటి అవసరం ఉండే పంటలను సాగు చేయాలని సూచించారు. వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నందున రైతులు స్వల్పకాలిక వరి రకాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. రైతులందరూ భూసార పరీక్షలు చేయించుకుని, నేల ఆరోగ్య కార్డు లో సూచించిన మోతాదుల మేరకు ఎరువులు వినియోగించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కన్నూరి రవీందర్, పంచాయతీ కార్యదర్శి రాకేష్, ఉపసర్పంచ్ బుద్ధార్థి విజయ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లిలో ముదిరాజ్ జెండా, కండువాల ఆవిష్కరణ




మేడిపల్లి, జూన్ 5 (మనం న్యూస్): మేడిపల్లి మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ జెండా మరియు కండువాల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముదిరాజ్ కులానికి చెందిన పెద్దలు, యువత, మహిళలు భారీ సంఖ్యలో హాజరై సంఘీభావాన్ని చాటారు. ఈ సందర్భంగా ఆదివారం జరగనున్న పెద్దమ్మ పండుగను అత్యంత వైభవంగా నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. ముదిరాజ్ సమాజ ఐక్యత, అభ్యున్నతి, యువత సాధికారత కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధికి విద్య, ఉపాధి, సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని అభిప్రాయపడ్డారు. ముదిరాజ్ కుల గౌరవాన్ని మరింత పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని, సంఘ బలోపేతమే సమాజ పురోగతికి పునాది అని వక్తలు పేర్కొన్నారు. పెద్దమ్మ పండుగను విజయవంతం చేయడంలో ప్రతి కుటుంబం భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగగా, ముదిరాజ్ సమాజ ఐక్యతను ప్రతిబింబించేలా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య

రామగిరి,జూన్ 05 (మనం న్యూస్): రామగిరి మండలం చందనాపూర్ గ్రామానికి చెందిన కౌలు రైతు పొన్నం సారయ్య గౌడ్ (55) శుక్రవారం అప్పుల బాధతో ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తుల వివరాల ప్రకారం, సారయ్య తనకున్న కొద్దిపాటి భూమితో పాటు ఇతరుల పొలాలను కౌలుకు తీసుకుని వ్యవసాయం సాగు చేస్తూ జీవనం కొనసాగించేవాడు. అయితే ఆశించిన స్థాయిలో పంట దిగుబడులు రాకపోవడంతో పాటు వ్యవసాయం కోసం చేసిన అప్పులు పెరిగిపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైనట్లు తెలుస్తోంది. శుక్రవారం అతని భార్య ఉపాధి హామీ పనులకు వెళ్లిన సమయంలో ఇంట్లో ఎవరూ లేని వేళ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై గ్రామ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ మరియు గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వ్యవసాయ నష్టాలు, అప్పుల కారణంగా మృతి చెందిన కౌలు రైతు సారయ్య గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుని, తక్షణ ఆర్థిక సహాయం అందించాలని వారు కోరారు.

# లోక్ అదాలత్ సెటిల్మెంట్ సమావేశం నిర్వహణ



రామగిరి,జూన్ 05 (మనం న్యూస్): 2015 సంవత్సరం సింగరేణి రామగుండం–3 ఏరియాలోని ఓసిపి–2 ఉపరితల గని విస్తరణ కోసం అక్కేపల్లి, లద్నాపూర్, రచ్చపల్లి గ్రామాలలో భూసేకరణ కోసం అవార్డు ఇవ్వడం జరిగింది. అట్టి అవార్డులో మెరుగైన పరిహారం రాలేదని రైతులు హైకోర్టుకు వెళ్లడం జరిగింది. హైకోర్టు ఆదేశాల మేరకు మెరుగైన పరిహారం చెల్లింపు విషయమై శుక్రవారం స్థానిక సి ఎన్ సి ఓ ఏ క్లబ్ నందు లోక్ అదాలత్ ద్వారా సమస్య పరిష్కరించడం కోసం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి అక్కేపల్లి, లద్నాపూర్, రచ్చపల్లి గ్రామాల నుండి సుమారు 200 మంది రైతులు, గ్రామ సర్పంచులు, 9 మంది న్యాయవాదులు హాజరై మెరుగైన పరిహారం చెల్లింపుపై చర్చించారు. ఇట్టి కార్యక్రమానికి కమిటీ చైర్మన్, ఎస్టేట్స్ విభాగం జనరల్ మేనేజర్ టీ. లక్ష్మీపతి గౌడ్ వ్యవహరించారు. వారు మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాల ప్రకారం భూ నిర్వాసితులకు మెరుగైన పరిహారం సమస్య పరిష్కారం కోసం లోక్ అదాలత్ స్టీరింగ్ కమిటీ నిర్వహిస్తున్నామని, భూ నిర్వాసితులు సహృదయంతో ఆలోచించి సమస్యను పరిశీలించుకునే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామగుండం–3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, ఫైనాన్స్ విభాగం జనరల్ మేనేజర్ పి. శ్రీనివాసులు, ఎస్వో టుజియం యం. రామ్మోహన్, లా విభాగం డీజీఎం శిరీష రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె. రాజశేఖర్, ఫైనాన్స్ డీజీఎం సిజే సురేఖ, ఎస్టేట్స్ అధికారులు తేజావత్ హీర్యా, శ్రీనివాస్, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణం ప్రగతికి సోపానం

భీమారం జూన్ 5(మనం న్యూస్ )మండల కేంద్రములోని, అటవీ ప్రాంతంలో, శుక్రవారం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ సంస్థ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, మంచిర్యాల రేంజ్ పరిధి లోని భీమారం అడవి ప్రాంతంలో, మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా అటవీ శాఖ ఎఫ్ ఆర్ ఓ రత్నాకర్ రావు మాట్లాడుతూ. పర్యావరణ సమతుల్యతను, పెంపొందించుటకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, వాటి రక్షణ కూడా మనమే తీసుకోవాలని,మొక్కల ఎదుగుదలవలన భావితరాల మనుగడకు, మేలు చేసినవాళ్ళం అవుతామని, ప్రతి ఇంటిలో, మొక్కలను నాటడం అనవాయితీగా పెట్టాలని, ఇంటిలో తల్లిదండ్రులు, పిల్లలకు చిన్నప్పటి నుండి మొక్కలను పెంచేలా అవగాహన కలిపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో,అటవీ శాఖ డిప్యూటీ ఆర్ ఓ జి.సుధాకర్,సతీష్ ఎఫ్ ఎస్ ఓ,రాజవ్వ ఎఫ్ ఎఫ్ ఎస్ ఓ,బానేష్ ఎఫ్ బిఒ లు ,బి.శ్రీకాంత్, రమేష్,అంజిత్,అనిత, భీమారం సర్పంచ్ ఉస్మామల్ల విజయలక్ష్మి పున్నం చందు,సతీష్ రెడ్డి ఎంపీవో,మల్లేష్ పంచాయతీ సెక్రటరీ, ఉపసర్పంచ్ లక్ష్మి కిష్టయ్య,వార్డ్ మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.




# బేతిగల్ గ్రామంలో హరిత విప్లవం



వీణవంక, జూన్ 5 (మనం న్యూస్): ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా శుక్రవారం భారీ మొక్కల పెంపకం కార్యక్రమాన్ని నిర్వహించారు. మాహికో టీం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ హరిత విప్లవ కార్యక్రమంలో మాహికో సంస్థకు చెందిన ముఖ్య ప్రతినిధులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాహికో టీం ప్రతినిధులు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటడమే కాకుండా, వాటిని రక్షించి పెద్దవి చేయాలని పిలుపునిచ్చారు. భావి తరాలకు స్వచ్ఛమైన గాలిని, పచ్చని వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా రైతులు ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మాహికో టీం టీపీఎం దేవేందర్, ఆర్గనైజర్ అమరేందర్ రెడ్డి, సూపర్వైజర్ రజనీకాంత్ మరియు రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 34వ వార్డులో టిబి నివారణపై అవగాహన



బెల్లంపల్లి, జూన్ 5,(మనం న్యూస్) : బెల్లంపల్లి పట్టణం 34వ వార్డు హనుమాన్‌బస్తీ లోని వినాయక మండపంలో శుక్రవారం టిబి ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా అవగాహన, వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ క్షయవ్యాధి సూపర్వైజర్ శ్రీపెల్లి శశికాంత్ మాట్లాడుతూ రెండు వారాలకు పైగా దగ్గు ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్షయవ్యాధి నిర్ధారణకు జిల్లాలోని ఆరోగ్య కేంద్రాల్లో కఫం, ఎక్స్‌రే పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి ఉచిత చికిత్సతో పాటు నెలకు రూ.1,000 పోషణ భత్యం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. శిబిరంలో 10 మంది నుంచి కఫం నమూనాలు సేకరించగా, 89 మందికి పోర్టబుల్ ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో 34వ వార్డు కౌన్సిలర్ కొక్కుల రామ్మూర్తి,హెల్త్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ శ్రీనివాస్, డివిజన్ క్షయవ్యాధి సూపర్ వైజర్ శ్రీపెల్లి శశికాంత్, డాటా ఎంట్రీ ఆపరేటర్ మురళి, ఏఎన్ఎం లు రేకుంట్ల స్వప్న,లక్ష్మి ఎక్స్రే టెక్నీషియన్ ప్రేం,ఆశ కార్యకర్తలు స్వరూప,రేణుక, పరమేశ్వరీ,మాణిక్యం,భాగ్యశీల తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలుని మర్యాదపూర్వకంగా కలిసిన సిలివేరు శ్రీకాంత్



జమ్మికుంట, జూన్ 5 (మనం న్యూస్): తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను శుక్రవారం హైదరాబాదులో సామాజిక కార్యకర్త సిలివేరు శ్రీకాంత్ మర్యాదపూర్వకంగా కలిసి ఫోటో ఫ్రేమ్ ను అందజేశారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ భూములను కొంతమంది కబ్జా చేస్తున్నారని, ప్రభుత్వ భూములను కబ్జా కాకుండా చూడాలని కవితను కోరినట్లు శ్రీకాంత్ తెలిపారు.

# పర్యావరణాన్ని రక్షించుకుంటేనే భావితరాలకు భవిష్యత్తు ఉంటుంది



జమ్మికుంట, జూన్ 5 (మనం న్యూస్): పర్యావరణాన్ని రక్షించుకుంటేనే భావితరాలకు భవిష్యత్తు ఉంటుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. ప్రధాని మోదీ 12 సంవత్సరాల సుపరిపాలన, తల్లి పేరుతో చెట్లను నాటాలని మోడీ ఇచ్చిన పిలుపుమేరకు పర్యావరణ ఉద్యమం "అమ్మ పేరు మీద ఒక చెట్టు" ప్రోగ్రాంలో భాగంగా శుక్రవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని రామన్నపల్లె ప్రాథమిక పాఠశాలలో పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, మేడిపల్లి రమేష్ ఆధ్వర్యంలో మొక్కలను నాటే కార్యక్రమాన్ని బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ప్రారంభించి, తన తల్లి జ్ఞాపకార్థం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ... పర్యావరణాన్ని రక్షించుకుంటేనే భావితరాలకు భవిష్యత్తు ఉంటుందన్నారు. ఆ దిశలోనే పర్యావరణ పరిరక్షణ కోసం ప్రధాని మోదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అమ్మ పేరుతో ఒక మొక్కను నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ తల్లి గౌరవార్థం ఆమె జ్ఞాపకంగా ఒక మొక్కను నాటి రక్షించుకుంటే, అటు అమ్మకు గౌరవాన్ని , ఇటు పర్యావరణాన్ని రక్షించిన వారు అవుతారన్నారు. ప్రధానంగా గ్లోబల్ వార్మింగ్, వాతావరణ మార్పులను అరికట్టడానికి దేశవ్యాప్తంగా కోట్ల సంఖ్యలో మొక్కలను నాటి, వాటిని సంరక్షించడం లక్ష్యం గా ప్రతి ఏటా పెద్ద ఎత్తున కార్యక్రమం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ముఖ్యంగా కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా బిజెపి శ్రేణులు ప్రతి బూత్ లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారని తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా బిజెపి శ్రేణులు పర్యావరణాన్ని రక్షించడానికి కృషి చేయాలని, ఆ దిశలో భారీ ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, ఇల్లందకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి వెంకటరమణ రెడ్డి, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్, తూర్పాటి చందన- శంకర్, గణపతి, ఇంగ్లే ప్రభాకర్, ఉప్పుల రమేష్, కైలాసకోటి గణేష్, రాచపల్లి ప్రశాంత్, టంగుటూరి రాజ్ కుమార్, ఆకుల పోచయ్య, తిరుపతి, మేడిపల్లి రమేష్, బొనగిరి ప్రణీత్, సింహాద్రి, రావుల ప్రశాంత్, శ్రీవర్తి అఖిల్, ఎండి నస్రుద్దీన్, ఎండి షఫీ, మట్ట పవన్, గుత్తికొండ రాంబాబు, చింతల ఐలయ్య, దాసు, గర్రెపల్లి నిరూప రాణి, చుక్కల గంగాభవాని, కేశ స్వరూప, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత




రామగిరి,పజూన్ 05 (మనం న్యూస్): పర్యావరణాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యతని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ బండి సత్యనారాయణ అన్నారు.పజూన్-5, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని జి.యం. కార్యాలయం నందు శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ముందుగా పర్యావరణ విభాగాధిపతి పి.రాజారెడ్డి ఉద్యోగులందరితో పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ఉద్యోగులందరికి అవగాహన కల్పించడం కోసం సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి, ఐఏఎస్ సందేశంతో కూడిన కరపత్రాలను ఆవిష్కరించి ఉద్యోగులందరికీ అందజేయడమే కాకుండా చదివి వినిపించారు.తదుపరి సింగరేణి కోల్ నీర్ ప్లాంట్ గోడ పత్రికను ఆవిష్కరించారు.అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ బండి సత్య నారాయణ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం ఒక ప్రధాన సమస్యపై ప్రపంచ దేశాలన్నీ దృష్టి సారించడం జరుగుతుందని, ఈ సంవత్సరం ప్రకృతి నుండి ప్రేరణతో... వాతావరణం కోసం...మన భవిష్యత్తు కోసం అనే నినాదంతో ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహిస్తున్నామని అన్నారు. పర్యావరణ సంరక్షణ లో వ్యక్తిగత చర్యలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.సామూహికంగా చెట్ల పెంపకం, ఒక్కసారి వాడి పారేసే ప్లాస్టిక్ వస్తువులు, ప్లాస్టిక్ వ్యర్థాలు పూర్తిగా తగ్గించడం, బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్ వస్తువులు, ప్రత్యామ్నాయ పర్యావరణ అనుకూల ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించడం, ప్లాస్టిక్ సంచులకు బదులుగా కాటన్ లేదా జనపనార సంచులను వాడటం, ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులకు బదులుగా కాగితపు వస్తువులను వాడటం, ప్లాస్టిక్ బాటిళ్ల వాడకం తగ్గించడం లాంటి చర్యలు చేపట్టాలని అన్నారు. మనం జరుపుకుంటున్నటువంటి ప్రపంచ పర్యావరణ దినోత్సవంతో సుస్థిరమైన పర్యావరణ విధానాలకు మద్దతు ఇవ్వడానికి, హౌ పర్యావరణ సారథ్య సంస్కృతిని పెంపొందించడానికి కట్టుబడి ఉండాలని, మనమంతా కలిసి పర్యావరణ హితానికి కృషి చేస్తేనే రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన, సుస్థిరమైన భవిష్యత్తుని అందించగల్గుతామని ముఖ్యంగా మహిళలు పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యల కోసం ముందు ఉండాలన్నారు.తదుపరి కార్యాలయ ప్రాంగణంలో అధికారులు, ఉద్యోగులు మొక్కలు నాటారు.పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏరియాలోనిహావివిధ గనులు, విభాగాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.పఈకార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు సంతోష్, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఎస్వోటుజిఎం యం.రామ్మోహన్, విభాగాధిపతులు బి.వి.సత్య నారాయణ, బి.టి.మురళీ కృష్ణ, రాజేంద్ర కుమార్, ఐలయ్య, రవి చరణ్, రాజేశ్వరి, సునీల్ ప్రసాద్, మేఘన, ఓసి-1 పర్యావరణ అధికారి కిషన్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సంపద వనాల పనులపై కలెక్టర్ కార్యాలయ బృందం విచారణ

మేడిపల్లి జూన్ 5 (మనం న్యూస్), మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో దశాబ్ది సంపద వనాల అభివృద్ధి పనుల్లో అవకతవకలు జరిగాయని వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయ బృందం గురువారం గ్రామంలో క్షేత్రస్థాయి విచారణ చేపట్టింది. భారతీయ కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) కొండాపూర్ శాఖ, కొండాపూర్ గ్రామ వికాస ఐక్యవేదిక సంయుక్తంగా ప్రజావాణి ద్వారా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో, కలెక్టర్ కార్యాలయం నుంచి దేవేందర్ ఆధ్వర్యంలోని బృందం గ్రామానికి చేరుకుని పరిశీలనలు నిర్వహించింది. గ్రామంలోని ఎస్ఆర్ఎస్పి కాలువ సమీపంలో ఏర్పాటు చేసిన రెండు సంపద వనాల ప్రాంతాలను అధికారులు సందర్శించి పరిశీలించారు. రికార్డుల్లో నమోదైన మొక్కల సంఖ్యకు, ప్రస్తుతం ఉన్న మొక్కల సంఖ్యకు పొంతన లేకపోవడం, నీటి సదుపాయాల కల్పన, భూమి లెవెలింగ్ పనులు, మొక్కల సంరక్షణ చర్యలు, శిలాఫలకాల ఏర్పాటు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విచారణ సందర్భంగా ఫిర్యాదుదారులు, గ్రామస్థులు పలు అంశాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రికార్డుల్లో చూపించిన అనేక మొక్కలు క్షేత్రస్థాయిలో కనిపించలేదని, నాటిన మొక్కల్లో చాలా వరకు ఎండిపోయాయని, సరైన సంరక్షణ చర్యలు చేపట్టలేదని వారు ఆరోపించారు. దీనిపై అధికారులు స్థల పరిస్థితులను పరిశీలించి ఫోటోలు, వీడియోలు నమోదు చేశారు. అలాగే గ్రామసభ లేదా గ్రామపంచాయతీ తీర్మానాలు లేకుండానే పనులు ఎలా చేపట్టారనే అంశంపై గ్రామపంచాయతీ కార్యదర్శిని అధికారులు ప్రశ్నించినట్లు సమాచారం. సంబంధిత రికార్డులను పరిశీలించి అవసరమైన పత్రాలను సేకరిస్తామని అధికారులు తెలిపారు. పరిశీలన అనంతరం సమగ్ర నివేదికను తయారు చేసి సంబంధిత శాఖలకు




పంపనున్నట్లు, విచారణలో గుర్తించిన అంశాలను లిఖితపూర్వకంగా నమోదు చేస్తామని ఫిర్యాదుదారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిట్టల నారాయణ, పెద్దలాపురం గంగారాం, చెరుకూరి రాజేశం, పాలకొండ గంగాధర్, యాగంటి శ్రీనివాస్ గౌడ్, ఊసకొల్లా రామచందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ, ప్రజాధనంతో చేపట్టే అభివృద్ధి పనుల్లో పూర్తి పారదర్శకత ఉ ండాలని, ప్రభుత్వ నిధులు సక్రమంగా వినియోగించబడేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఘనంగా ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు

బోయినపల్లి, జూన్ 5(మనం న్యూస్ ):చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ డీసీసీ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం జన్మదినాన్ని పురస్కరించుకుని బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మనబోయిన సుమీన్ యాదవ్ నేతృత్వంలో పార్టీ శ్రేణులు ఈ ఉత్సవాలను సేవా కార్యక్రమాలతో పండుగలా జరిపారు.



**దేవాలయంలో ప్రత్యేక పూజలు – కేక్ కటింగ్**

జన్మదిన వేడుకల్లో భాగంగా మండల అధ్యక్షులు సుమీన్ యాదవ్ ప్రథమంగా తడగొండ సాయిబాబా దేవాలయంలో ఎమ్మెల్యే సత్యం అన్న నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం బోయినిపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి, ఒకరికొకరు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు.



**వర్ధవెల్లిలో రక్తదాన శిబిరం**

ఎమ్మెల్యే పుట్టినరోజును పురస్కరించుకుని వర్ధవెల్లి గ్రామంలో మండల అధ్యక్షుడు సుమీన్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి కాంగ్రెస్ శ్రేణుల నుండి విశేష స్పందన లభించింది. పలువురు నాయకులు, యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదాతలను సుమీన్ యాదవ్ ప్రత్యేకంగా అభినందించి, వారికి పండ్లు, జ్యూస్ అందజేశారు.అనంతరం సుమీన్ యాదవ్ మాట్లాడుతూ.. మన ప్రియతమ నాయకుడు మేడిపల్లి సత్యం అన్న మరెన్నో పుట్టినరోజులు జరుపుకుంటూ, నిరంతరం ప్రజల పక్షాన నిలిచి సేవలు చేస్తూ భవిష్యత్తులో ఇంకా ఉన్నత రాజకీయ స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ సేవా కార్యక్రమాల్లో మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ ప్రతినిధులు, సత్యం అన్న అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మొబైల్ టవర్ విద్యుత్ సరఫరా వ్యవస్థ వద్ద గేదె దూడ మృతి

మేడిపల్లి జూన్ 5 (మనం న్యూస్), జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం లింగంపేట గ్రామ పరిధిలోని దేశాయిపేట ప్రధాన రహదారి సమీపంలో ఉన్న సెల్‌ఫోన్ టవర్ విద్యుత్ సరఫరా వ్యవస్థ వద్ద విద్యుత్ షాక్‌కు గురై ఒక గేదె పెయ్యదూడ మృతి చెందిన ఘటన గురువారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గంగం నీరజ భర్త ఆనందం రెడ్డికి చెందిన నాలుగు సంవత్సరాల వయస్సు గల గేదె పెయ్యదూడ మేత కోసం వెళ్లిన సమయంలో టవర్ పరిసర ప్రాంతంలోకి ప్రవేశించి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. సమాచారం అందుకున్న వెంటనే భీమారం మండల పశువైద్యాధికారి డాక్టర్ బద్దం రాజేందర్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి పంచనామా నిర్వహించారు. మృతి చెందిన గేదె పెయ్యదూడ మార్కెట్ విలువ సుమారు రూ. 45 వేల వరకు ఉంటుందని డాక్టర్ రాజేందర్ రెడ్డి తెలిపారు. విద్యుత్ నియంత్రిక చుట్టూ ఎలాంటి రక్షణ ఏర్పాటు చేయకపోవడంతో ఈ ప్రమాదం సంభవించిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనతో పశువుల యజమాని కుటుంబానికి ఆర్థిక నష్టం వాటిల్లిందని గ్రామస్థులు పేర్కొన్నారు.

# కాసిపేట పిఎస్‌ను సందర్శించిన డిసిపి

కాసిపేట, జూన్ 5(మనంన్యూస్)బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని కాసిపేట పోలీస్ స్టేషన్ ను శుక్రవారం డీసీపీ భాస్కర్ ఆకస్మిక తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం రిసెప్షన్, ఐటీ విభాగం,ఇతర పోలీసు సిబ్బంది పనితీరును సమీక్షించారు. స్టేషన్ నిర్వహణకు సంబంధించిన రికార్డులు, రౌడీషీటర్లు, అనుమానితుల వివరాలు,పెండింగ్ కేసుల రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఎస్సై ఆంజనేయులు, స్టేషన్ సిబ్బందితో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, బాధితుల ఫిర్యాదులపై పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారణ నిర్వహించాలని సూచించారు. ప్రతి కానిస్టేబుల్ తమ పరిధిలోని గ్రామాలను సందర్శించి శాంతిభద్రతలకు సంబంధించిన సమస్యలను తెలుసుకోవాలని ఆదేశించారు. అలాగే ప్రజల్లో సైబర్ నేరాలపై అవగాహన కల్పించడంతో పాటు, ట్రాఫిక్ నిబంధనలను పాటించేలా చైతన్యం తీసుకురావాలని సూచించారు.సీసీ కెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించి, వాటి ఏర్పాటుకు ప్రోత్సహించాలని తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠినంగా వ్యవహరించాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. డీసీపీ వెంట బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్,మందమర్రి సీఐ పర్స రమేష్ లు ఉన్నారు.




# బాలరామ అవార్డు గ్రహీతకు సన్మానం

కాసిపేట, జూన్ 5(మనంన్యూస్)కాసిపేట మండలం దేవాపూర్ గ్రామానికి చెందిన ఆదివాసీ బిడ్డ కలవేణి సంస్కృతి, అయోధ్యలో జరిగిన ఒక కార్యక్రమంలో బాలరామ జాతీయ స్థాయి అవార్డు దక్కించుకుంది. ఈ సందర్భంగా సుభాసందర్భంగా శుక్రవారం ఆదివాసీ నాయకపోడ్ సేవాసంఘం మండలకమిటీ ఆధ్వర్యంలో నాయకులు అవార్డు గ్రహీత ను శాలువాల తో సన్మానించి, అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమం లో ఆదివాసి నాయకపోడు సేవా సంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపు, మండల నాయకులు బద్ది శ్రీనివాస్, రెడ్డి లక్ష్మణ్, రోడ్డ అనిల్, నాయకులు కొమ్ముల సంజీవ్,సాయి,రెడ్డి లక్కి, మేఘన, స్థానికులు పాల్గొన్నారు.



## ఉత్తమ పాత్రికేయుడుగా బాశెట్టి హరీష్



మెట్‌పల్లి జూన్ 5(మనం న్యూస్) పట్టణానికి చెందిన బాశెట్టి హరీష్ ( ప్రజాపక్షం రిపోర్టర్ )ను. శుక్రవరం ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాళహస్తిలో ఉ త్తమ రిపోర్టర్ గా ఎంపిక చేసి, ఆం ధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు మ హమ్మద్ అహ్మద్ షరీఫ్ ఘనంగా సన్మానించారు అనంతరం ప్రశంసా పత్రం, మేమంటో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభ మైన పత్రికారంగం ప్రజలకు, ప్రభు త్వానికి మధ్య బలమైన వారధిగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమం లో శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, తిరుపతి ప ద్మావతి మహిళా విశ్వ విద్యాల యం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉ మ తదితరులున్నారు.

## అంగన్వాడి కేంద్రంలో పోషకాహార పంపిణీ



రాయికల్, జూన్ 5(మనం న్యూస్) : శుక్రవారం రోజున మూటపల్లి అంగన్వాడీ కేంద్రంలో వేసవి సెలవులుపొడిగించిన సందర్భంగా గర్భిణీ స్త్రీల, బాలింతల, 6 నెలల నుంచి 3 సంవత్సరాల పిల్లల,3 నుండి 6 సంవత్సరాల పిల్లల బరువులు ,ఎత్తులు నమోదు చేసుకొని పోషకాహారం ఇంటికి ఇవ్వడము జరిగినది. అనంతరం మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగెం కీర్తన రమేష్, కార్యదర్శి దివ్య జ్యోతి, సూపర్వైజర్ అనూహ్య, అంగన్వాడి టీచర్ పి. రాజవ్వ, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఖండిద్దాం..!



వీణవంక, జూన్ 5 (మనం న్యూస్): కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఖండించాలని రైతు సంఘం కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము అన్నారు. వీణవంక మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ... రాష్ట్రానికి రావాల్సిన యూరియాపై కేంద్ర ప్రభుత్వం కోత విధించడమే కాకుండా కాంప్లెక్స్ ఎరువుల ధరలను పెంచడం ద్వారా రైతులపై అదనపు భారం మోపుతోందని విమర్శించారు. ఇప్పటికే సాగు ఖర్చులు విపరీతంగా పెరిగి రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఎరువుల సరఫరాలో కోతలు విధించడం, ధరలను పెంచడం రైతు వ్యతిరేక విధానాలకు నిదర్శనమని అన్నారు. వర్షాకాల సాగు ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు అవసరమైన యూరియా, కాంప్లెక్స్ ఎరువులను తగినంతగా అందుబాటులో ఉంచాలని, రాష్ట్రానికి రావాల్సిన యూరియా కోతలను వెంటనే ఉ పసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతాంగ ప్రయోజనాలను దెబ్బతీసే నిర్ణయాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని అన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత

### మొక్కల పెంపకం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందిద్దాం

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### అర్బన్ ఫారెస్ట్ పార్క్‌పై రీల్స్ పోటీలు పెట్టి విస్తృత ప్రచారం కల్పించాలని సూచన



రాజన్న సిరిసిల్ల , జూన్ -05 (మనం ప్రతినిధి ):పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యతగా భావించాలని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ సమీపంలోని పోతిరెడ్డిపల్లె ఫారెస్ట్ రిజర్వ్ బ్లాక్ లోని అర్బన్ ఫారెస్ట్ పార్క్ లో "ఏక్ పెడ్ మా కే నామ్" పేరుతో ఎక్కువ సాంద్రత కలిగిన మొక్కలను నాటే కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా కలెక్టర్ మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని మహిళలు, విద్యార్థులతో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో పర్యావరణ పరిరక్షణ అంశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ప్రతీ ఇంటి ఆవరణలో మొక్కలు నాటడానికి గ్రామంలోని నర్సరీ ద్వారా మొక్కలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అందరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. అడవుల శాతం ఎక్కువగా ఉంటేనే వర్షాలు సమృద్ధిగా కురుస్తాయనే విషయాన్ని అందరూ గమనించి మొక్కలను పెంచాలని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నియంత్రించడానికి కృషి చేయాలని, ఎల్లారెడ్డిపేట మండలంలోని అన్ని గ్రామాల్లో స్టీల్ బ్యాంకులు ఏర్పాటు చేసేలా క్షేత్ర స్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని కోరారు. హరిదాస్ నగర్ గ్రామంలో స్టీల్ బ్యాంకు ఏర్పాటు చేసినందుకు గ్రామ సర్పంచ్ ను కలెక్టర్ అభినందించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని, మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.

కాలుష్య నియంత్రణ మండలి వారి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా పేపర్ ప్లేటు, గ్లాసుల వినియోగంపై ఏర్పాటు చేసిన స్టాల్ ను సందర్శించారు.అనంతరం అర్బన్ ఫారెస్ట్ పార్క్ లో పిల్లలు ఆడుకునే స్థలం, యోగా షెడ్, వాకింగ్ ట్రాక్, గజెబో, బెంచీలు, హెర్బల్ గార్డెన్, బుద్ధ విగ్రహం, నీటి మధ్యలో ఉండే బ్రిడ్జ్ ను కలెక్టర్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.

**రీల్స్ పోటీలు నిర్వహించి.. విస్తృత ప్రచారం చేయాలి**

అర్బన్ ఫారెస్ట్ పార్క్‌లో పచ్చదనం, సందర్శకుల సౌకర్యార్థం కల్పించిన మౌలిక సదుపాయాలు, అటవీ సంపదపై విస్తృత ప్రచారం కల్పించి, సందర్శకులు వచ్చేలా సామాజిక మాధ్యమాల వేదికగా రీల్స్ పోటీలు నిర్వహించి విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. అందరినీ ఆకర్షించేలా పార్క్‌పై రీల్స్ పోటీలను నిర్వహించాలని, పార్క్‌లోని విశేషాలు అందరికీ తెలిసేలా సృజనాత్మకంగా రీల్స్ రూపొందించి, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేయడం ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందు తుందన్నారు. రీల్స్ పోటీలలో అత్యుత్తమంగా రీల్స్ రూపొందించిన వారికి నగదు ప్రోత్సాహకాలను అందజేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, డీఎస్పీ నాగేంద్రచారి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, డీఏఓ అఫ్జల్ బేగం, హార్టికల్చర్ అధికారి శరత్, డీవైఎస్ఓ రాందాస్, ఏడీ మైన్స్ క్రాంతి, ఎఫ్ఆర్ఓ నాగేశ్వర్ రావు, హరిదాస్ నగర్, పదిర సర్పంచులు నాగరాజు, మణెమ్మ, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.



# పచ్చిరొట్ట ఎరువులతోనే నేలకు జీవం

**- మండల వ్యవసాయ అధికారి ప్రణీత**

బోయినిపల్లి, జూన్ 5:(మనం న్యూస్ ):ప్రస్తుత వానాకాలం సీజన్‌లో రైతులు రసాయన ఎరువులపైనే పూర్తిగా ఆధారపడకుండా, సులభంగా లభ్యమయ్యే పచ్చిరొట్ట ఎరువులతో భూమిని సారవంతం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి (ఏఓ) ప్రణీత రైతులకు పిలుపునిచ్చారు. పశుసంపద తగ్గిపోవడం వల్ల పశువుల పెంట, కోడి పెంట, గొర్రెల ఎరువుల లభ్యత తక్కువగా ఉన్న నేపథ్యంలో పచ్చిరొట్ట సాగు ఉత్తమ మార్గమని ఆమె పేర్కొన్నారు.

**జీలుగ, పెసర సాగుతో అద్భుత ప్రయోజనాలు**

జీలుగ సాగు: ఎకరానికి 12 కిలోల చొప్పున జీలుగ విత్తనాలు విత్తుకోవాలి. పూత దశలో దీనిని భూమిలో కలియదున్నితే ఎకరానికి 6 నుండి 8 టన్నుల పచ్చిరొట్ట ఎరువు అందుతుంది. దీనివల్ల ఎకరానికి 2 బస్తాల యూరియా ఆదా అవుతుందన్నారు.

**పెసర సాగు :** పెసర పంటను పచ్చిరొట్ట కొరకు సాగు చేసి భూమిలో కలియదున్నినట్లయితే ఎకరానికి 3 టన్నుల మేర పచ్చిరొట్ట లభిస్తుందని తెలిపారు.

మండలంలోని అగ్రోస్ బోయినిపల్లి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కోరేం, కేడీసీఎంఎస్ వెంకట్రావుపల్లి లలో జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఓ కోరారు.

**మర్లపేటలో జీలుగ చేను పరిశీలన**

శుక్రవారం మర్లపేట గ్రామంలో జీలుగ విత్తుకున్న రైతు జువ్వెంతుల రాంగోపాల్ రెడ్డి చేనును మర్లపేట సర్పంచ్ బీంరెడ్డి మహేశ్వర్ రెడ్డి, రైతు శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి వ్యవసాయ అధికారులు, స్థానికులు పరిశీలించారు. ఈ సందర్భంగా పచ్చిరొట్ట సాగు చేసిన రాంగోపాల్ రెడ్డిని వారు అభినందించారు.

**వరి కొయ్యకాళ్లను కాల్చితే నష్టమే.. రోటోవేటర్‌తోనే లాభం**

వరి కొయ్యకాళ్లను తగులబెట్టడం వల్ల జరిగే నష్టాలను వివరిస్తూ వ్యవసాయ అధికారి ప్రణీత రైతులకు పలు కీలక సూచనలు చేశారు.

వరి కొయ్య కాళ్ళను రోటో వేటర్ తో భూమిలో కలియధున్ని, ఎకరానికి 150 కేజీల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ వేస్తే అవి త్వరగా మురుగుతాయి. ఒక టన్ను వరి కొయ్యకాళ్లు మురగడం వల్ల నేలకు ఏకంగా 386 కేజీల సేంద్రియ కర్బనం లభిస్తుందన్నారు

**కాల్చడం వల్ల జరిగే ప్రమాదాలు**

వాతావరణ కాలుష్యంతో పాటు నేలలోని మిత్ర పురుగులు, సూక్ష్మజీవులు, సేంద్రియ కర్బనం పూర్తిగా నశిస్తాయి.ఎండ తీవ్రతకు (వడగాలికి) మంటలు వేగంగా వ్యాప్తి చెంది తోటలు, విద్యుత్ మోటార్లు, పైపులు, వైర్లు, పశువుల కొట్టాలు కాలిపోతున్నాయన్నారు .మూగజీవాలు ప్రమాదానికి గురవడమే కాకుండా, మంటలను అదుపు చేసే ప్రయత్నంలో ఒక్కోసారి రైతులు కూడా ప్రాణాపాయంలో పడుతున్నారన్నారు. రైతులెవరూ వరి కొయ్యకాళ్లను తగులబెట్టకుండా, రోటవేటర్‌తో భూమిలోనే దున్నించాలని మండల వ్యవసాయ అధికారి ప్రణీత ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.



## బాలపల్లిలో అంగన్వాడీ కేంద్రంలో టేక్ హోం రేషన్ పంపిణీ, బడిబాట కార్యక్రమం

జగిత్యాల, జూన్ 05,(మనం న్యూస్ ) : జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ బాలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడి కేంద్రంలో అర్హులైన పిల్లలకు టేక్ హోం రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, కార్యదర్శి, వార్డు సభ్యులు, మహిళా సంఘ సభ్యులు, ఆశ కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు. అలాగే అంగన్వాడీ టీచర్స్, ఆయాలు, స్కూల్ టీచర్స్ హాజరయ్యారు. అదేవిధంగా బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, తల్లులు, పిల్లలు, స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.




## భర్తీపూర్ బాబాకు మద్దతుగా విలేకరుల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడిన మహిళాపై చర్యలు చేప ట్టాలన్న మహిళా సంఘాలు

మెట్ పల్లి జూన్ 5(మనం న్యూస్) భర్తీ పూర్ బాబాకు మద్దతుగా గత నెలలో జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన అనంతరం. ఎస్పీ కార్యాలయం ఎదుట సోషల్ మీడి యాతో మాట్లాడిన మహిళ మాటలు (భ ర్తీ పూర్ బాబా రోజు కనిపించే దేవుడు, మేము స్వచ్ఛందంగా బాబా వెంటే ఉం టాం. బాబాకు వ్యతిరేకంగా వార్తలు రాసిన విలేకరులారా. బిడ్డ ఈ శుక్రవారం రాకున్నా మరో శుక్రవారం భర్తీపూర్ వ చ్చి మహిళలకు తప్పయిందని చెప్పాలి లేదంటే నీ ఇంటికస్తాం నిన్ను నిర్బంధి స్తాం బిడ్డ జాగ్రత్త అంటూ) భర్తీపూర్ బా బాకు వత్తాసు పలుకుతూ జర్నలిస్టుల మనోభావాలు దెబ్బతీసేలా ఓ మహిళ మాట్లాడారు. కానీ భర్తీపూర్ బాబా మ హిళలతో( అసభ్యంగా) చనువుగా ఉం టున్న ఫోటోలతో పలు పత్రికలలో ఆయ న చేస్తున్న నిర్వాకంపై వార్తా కథనాలు వచ్చాయి ఇలాంటి వాటి గురించి ఆలో చించకుండా వార్తల్లో రాసిన విలేకరులపై అనుచిత వ్యాఖ్యలు చేసి విలేకర్ల మనో భావాలు దెబ్బ తీసే విధంగా మాట్లాడిన మహిళపై సంబంధిత అధికారులు చర్య లు చేపట్టాలని పలు మహిళా సంఘాలు కోరుతున్నారు.

